
సూక్తులు
సామెతలు,సుభాషితాలు
సువర్ణ భాషితాలు



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!


ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సువర్ణ భాషితాలు

సువర్ణ భాషితాలు

సువర్ణ భాషితాలు



తాడి వెంకటకృష్ణారావు

తాడి వెంకటకృష్ణారావు

తాడి వెంకటకృష్ణారావు

సువర్ణ భాషితాలు

తాడి వెంకటకృష్ణారావు

ప్రచురణ:
శశిశ్రీ పబ్లికేషన్స్
హుమాయూన్‌నగర్, హైదరాబాద్ - 500028.
ఆంధ్రప్రదేశ్.

సువర్ణభాషితాలు

తాడి వెంకట కృష్ణారావు

* సరస్సులో తెల్లని పద్మం అందం. తెల్లని వెన్నెల్లో నల్లని మేఘం అందం. నల్లని ఆకాశంలో మిలమిల మెరిసే తారకలు అందం. తల్లి ఒడిలో పసిపాప బోసినవ్వులే అందం. దేశభక్తితో నిండిన మనసు మరీ అందం. భగవద్భక్తితో నిండిన హృదయం అంతకంటే అందం.

* వీణ మ్రోయిస్తే నీ బుద్ధి వికసింపదా? మృదంగం వాయిస్తే నీ మనసు రంజిల్లదా? నాదస్వరం నీకు ఆనందం ఇవ్వదా? నాగస్వరం నిన్ను నాట్యం చేయింపదా? అట్లాగే రామనామాన్ని నీవు జపిస్తే నీ నయనాలు ఆనందాశ్రువులతో నిండవా?

* కళాభిమానంలేని జీవితం గంధంలేని పుష్పం వంటిది.

* శారీరక సౌందర్యం చూసి మురిసిపోనేల? దానికితోడు మానసిక సౌందర్యం కూడా పెంపొందించుకోవాలి.

* జ్ఞానంలేని చదువు మేడిపండు మెరుగువంటిది.

* కష్టాలు కలిగినప్పుడు క్రుంగిపోవటం, సుఖాలు కలిగినప్పుడు పొంగిపోవటం అజ్ఞాని లక్షణం. కష్టసుఖాలు అమావాస్య పౌర్ణమి వంటివని తెలుసుకొని మానవుడు సమత్వాన్ని పాటించటం ఇహపరాలలో కూడా ముక్తిదాయకం.

* ధైర్యంలేని దీక్ష గాలిలో దీపంవంటిది.

* వెకిలిగా నవ్వకు. నవ్వవలసినపుడు నవ్వు. అప్పుడే ఆ నవ్వుకు అందం. అదే మనిషికి ఆభరణం.

* నియమం లేని మనిషి నిగ్రహం కోల్పోతాడు. నిగ్రహం కోల్పోయిన మనిషి జీవితం నిరర్థకం. ఎంత ప్రయత్నించినా, ఎన్ని కష్టాలనుభవించినా తుదకు కార్యసాధనలో విఫలుడవుతాడు.

* మర్యాదతో మాట్లాడు. మనసు విప్పి మాట్లాడు. ఇష్టం లేకపోతే అసలు మాట్లాడవద్దు. నటించకు.

* అనవసరంగా ప్రసంగించకు. విలువైన కాలాన్ని సద్వినియోగం చేయటం ధర్మం.

* అదృష్టంవచ్చే సమయంలో అనుకోకుండా నూతిలో నీరు ఊరినట్లుగా కలిసివస్తుంది. సిరిసంపదలు పోయేటప్పుడు కనులారా మనం చూస్తూఉండగా అవి హారతికర్పూరంలా హరించుకుపోతాయి.

* బిరబిర నడుస్తున్న పసిపాపడు ముద్దు. వడివడిగా పారుతున్న పంటకాలువ ముద్దు. కొండపైనుండి జరజరా జారుతున్న నీటిజాలు మరిముద్దు. అంతకంటే ముచ్చట గొలిపే భగవన్నామస్మరణ ఎంతో ముద్దు.

* అంబుధిలో తరంగాలు, ఆకాశంలో పతంగాలు ఎట్లా ఎగిరి ఎగిరి తిరిగి యథాస్థానానికి చేరుతున్నాయో అట్లాగే మానవుడు ప్రపంచసుఖాలు ఆశించి మిడిసిపడుతున్నాడు. కాని భక్తి అనే స్థానానికి రాకనే ప్రశాంతతగాని, పరమాత్మ సాన్నిధ్యంగాని పొందలేడు.

* తాత్కాలిక సుఖాలను ఆశించక భక్తిభావంతో తారక మంత్రాన్ని కనుగొని రామనామామృతపానంచేసి శాశ్వతానందం పొందాలి.

* తల్లిని మించిన దైవం, కవిత్వాన్ని మించిన విద్య, రామనామాన్ని మించిన మంత్రం లేదు.

* వాల్మీకి కాళిదాసులను మించిన కవులు లేనట్లే స్వార్థం లేని దేశసేవకునికి, కోరికలు లేని విశుద్ధభావాలు గల దైవభక్తునికి మించినవారు లేరు.

* గుణవంతుడు ఉక్కుస్తంభంలాగ బలం కలిగి ఉంటాడు. గుణహీనుడు గోగుపుల్లలాగ అశక్తిమంతుడవుతాడు.

* ఓర్పు చాలా గొప్పది. అంతకుమించిన ధర్మం మరొకటి లేదు. దానిని ఆచరించినప్పుడే మానవుడు దైవత్వాన్ని పొందగలుగుతాడు.

* నీకు ఏమైనా దయవుంటే ఇతరులకు సహాయంచెయ్యి- అంతేగాని సహాయం చేసేవారికి మాత్రం అడ్డుపడకు.

* స్థిరంలేని మనసు కనులు లేని మనిషివంటిది.

* ఇతరులు బాగుపడితే ఏడుస్తావెందుకు? వాళ్ళు బాగుపడితే నీకేమీ అపకారం జరుగలేదుకదా? ఎందుకా ఏడుపు? సంతోషించు. అప్పుడే నీవూ బాగుపడతావు

* కంటికి కనుపాప ఎంతో ఇంటికి ఇల్లాలు అంతే.

* అందరికీ అనుగుణంగా మెలగాలని ఎంత ప్రయత్నించినా సంపూర్ణ సిద్ధిని పొందటం అసాధ్యం.

* పర స్త్రీలతో హద్దుమీరిన పరిచయం చీమమిరపకాయ చవి చూడటం వంటిది.

* తప్పులు జరగవచ్చు. తప్పులు జరిగాయని ఒప్పుకుంటే క్షమించటం కూడా ఉత్తమ లక్షణం.

* మనిషికి, మాటకు విలువలేకుండా పోయింది. అంతా నటన. అంతా బూటకం. ఈ సంఘం తెరపై కన్పించిందీ విన్పించిందీ మాత్రమే గ్రహింపగల్గుతుంది. కాని దాని యథార్థ స్వరూపాన్ని, నిర్మలత్వాన్ని, నిజాయితీని, నిష్కల్మషాన్ని పరిశీలించదు. పరిశీలించడానికైనా ప్రయత్నించదు. సత్యాన్ని విప్పి చెపుదామంటే విన్పించుకోదు.

* మాటకు ప్రాణం సత్యం. అట్లాగే మనిషికి ప్రాణం అతని గుణం.

* నిష్కళంకమైన భావాలతో కూడిన మాటలు మధురమైన భాషలో లేకపోయినా లోటులేదు. అట్లాగే మధురమైన భావన దేవునిపై ఉండటం ముఖ్యంగాని ఆయనను మనసులో నిర్మలంగా నిలపకుండా డాంబికంగా జపతపాలు చేయడం వ్యర్థం.

* సంసారమనే సంకుచితమార్గాన్ని విడిచి భక్తి అనే సువిశాల పథంలో పయనిస్తూ స్వర్గమనే గమ్యాన్ని చేరి, భగవంతుని పాదపద్మాలు సేవించాలి.

* రాజహంస పాలను నీళ్ళను వేరుచేసి పాలనుమాత్రమే త్రాగేటట్లుగా సంసారబంధాలు తగ్గించుకొంటూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి.

* సంసారసాగరంలో భక్తి అనే నౌకపై ముందుకు సాగుతూ ఆవలిఒడ్డు చేరి మోక్షానందాన్ని అనుభవించాలి.

* ప్లాస్టిక్ తోనూ కాగితంతోనూ చేసిన పువ్వులు అసలైన పువ్వులను మించినట్లు కన్పిస్తాయి. ఈ కాలంలో విద్యావంతులెవరో, అవిద్యావంతులెవరో, సజ్జనులెవరో, దుర్జనులెవరో చూసి వెంటనే గ్రహించలేని స్థితి కలుగుతున్నది.

* ఒకరి ముందు నీ తల్లిదండ్రులను నీవు నిందిస్తే వందమంది ఎదుట అవమానపడవలసి వస్తుంది. నెమ్మదిమీదగాని అది అర్థం కాదు. ఉన్నతదశలో ఉన్నపుడే ఆ అవమానం ప్రాప్తిస్తుంది.

* మలమలా మాడిపోతున్న ఎండలో ఉండమన్నా ఉంటారు. సలసలా కాగిపోతున్న నీటిలో చెయ్యి పెట్టమన్నా పెడతారు. కాని స్వార్థాన్ని మాత్రం వీడలేరు

* వలవలా ఏడుస్తూ కుమిలిపోయే కుటుంబాలూ ఉన్నాయి. కిలకిలా నవ్వుకుంటూ కళకళలాడే కుటుంబాలూఉన్నాయి

* తల్లిదండ్రుల మాట తనయుడు పాలించడం ధర్మం. భార్యాభర్తలు ఒకరిమాట ఒకరు గౌరవించుకోవడం ధర్మం.

* స్ప్రింగు కుర్చీలో కూర్చున్నపుడు అది అణిగి ఉంటుంది. లేవగానే అది యథాస్థితికి వస్తుంది. అట్లాగే మానవుడు కొన్ని క్లిష్టపరిస్థితులకు లొంగి అణిగి ఉంటాడు. అంతమాత్రాన అసమర్థుడని భావించేవారు అవివేకులు.

* నిజమైన భక్తునికి ఇహలోక సుఖాలతో పనిలేదు. ఈ జన్మ బుద్బుద ప్రాయమైనదనే ఎరుకతో మొదటినుండే శాశ్వతానందం, స్వర్గానందం పొందటానికి తగిన భక్తితో ముక్తి కోసం దేవుని ప్రార్థిస్తూ వుంటాడు.

* కామోద్రేక సమయంలో సిగ్గూ, బిడియం వదిలివేయటానికైనా సంశయింపరు. కామాన్ని జయించటం చాలాకష్టం. అయినా నిగ్రహంతో దీనిని జయించాలి. అట్లా జయించిన మహామహుడు నిజంగా ధన్యజీవి. మోక్షఫలం అతని ఎదుటనే ఉన్నదన్నమాట.

* భగవంతుని పాదపద్మాలు స్పృశించాలంటే భక్తి ప్రధానం. భక్తిమార్గంలో పయనించటం ఏటికెదురీదటం వంటిది. ఎదురీదటం కష్టమని వెనుదిరగటం అవివేకం. వివేకంతో, వజ్ర సంకల్పంతో ముందుకు సాగితే ఆత్మానందం లభిస్తుంది.

* తల్లిదండ్రులు బిడ్డల శ్రేయోభివృద్ధులను ఎంతగా కోరుకుంటారో, అట్లాగే భగవంతుడు నిజమైన భక్తులగురించి తలపోస్తాడు.

* ముళ్ల పొదలు, పుట్టలు, గుట్టలు ఉన్న ప్రదేశంలో జాగ్రత్తగా నడుస్తూ ఎలాగమ్యాన్ని చేరుతామో ఆ విధంగానే

భక్తుడు తన భక్తిమార్గంలో అడ్డువచ్చే అరిషడ్వర్గాలను తప్పించుకుంటూ భగవంతుని సన్నిధికి చేరాలి.

* పాంచభౌతికమైన దేహమే సుందరమా? ఇహలోక సౌఖ్యాలే శాశ్వతమా? నరకాన్ని చూసి స్వర్గమని, పందిని చూసి నందని, గాడిదను చూసి గుర్రమని భ్రమిస్తున్నారు.

* అద్దంలో ఎవరు చూసుకుంటే వారి ప్రతిబింబమే కనిపించేటట్లు ఒకరు సృష్టించింది ప్రపంచంలో ఏ దేశానికైనా సన్నిహితంగా ఉండేటట్లు చేయటం దాని సంపూర్ణతకు నిదర్శనం. ఆనాడే దాని ఔన్నత్యం వెల్లివిరుస్తుంది.

* నిజం మాట్లాడు. ఎన్ని కష్టాలొచ్చినా నిజాన్ని వీడకు. అందులోనే దేవుడున్నాడు. సత్యమనే దేవుణ్ణి ఆరాధిస్తే నీకు ముక్తి లభిస్తుంది.

* జీవితం అశాశ్వతమని మనలో ప్రతి ఒక్కరికీ తెలుసు. అయినా ఆశలు అనే వలలో చేపలులా పడిపోతున్నాం.

* మనసిచ్చి మాట్లాడే మిత్రునితో కమ్మగా మాట్లాడు. కల్మషంతో మాట్లాడకు. హృదయం తెరిచి మనసారా మాట్లాడు.

* మనం చేస్తున్న ప్రతిమంచిపనికీ భగవంతుని అండ ఉంటుంది. 'నేనే సాధించా ఈ ఘన కార్యం' అని చెప్పుకోవటం అజ్ఞానం.

* ఎండిన ఆకులు ఎగిరిపోయేటట్లు, పండిన కాయలు పడిపోయేటట్లు, పుట్టిన ప్రతిజీవి గిట్టక తప్పదు. అశాశ్వతమైన ఈ జీవితాన్నిగురించి ఎందుకో ఈ పేరాశలు, ఈ దురాగ్రాలు.

* హాలాహలం తరువాత అమృతం లభించింది. విషమ పరీక్షల అనంతరమే భగవంతుని దర్శనం కలుగుతుంది.

* రాజహంసవలె ఉన్నాననుకొని కొంగ ఆనందిస్తుంది. కాషాయాంబరాలు ధరించి మహాభక్తుని వలె ఉన్నాననుకుంటే వచ్చే గొప్పేమిటి ?

* ఉల్లిపూవు, మల్లిపూవు కలిపివేసినా దేనివాసన దానికే ఉంటుంది. అట్లాగే భగవంతుని కోరే భక్తులు సంసారంలో ఉన్నా, సంసార సుఖాలాసించి సన్యాసంలో ఉన్నా వారి వారి నడత ననుసరించే గ్రహించవచ్చు.

* నావకు చుక్కాని ఎట్టిదో, భర్తకు భార్య అట్టిది.

* ఒక గ్లాసు నీటిలో పంచదార కలిపితే అంతులేని మాధుర్యం, మరొక గ్లాసు నీటిలో ఉప్పు కలిపితే చెప్పలేనంత కారం ఎలా వస్తుందో, మానవుడు అలవర్చుకునే గుణాలను బట్టి మారుతుంటాడు. భక్తి అనే పంచదార కలిపితే తీపి అనే స్వర్గం దొరుకుతుంది. పాపం అనే ఉప్పు కలిపితే కారం అనే నరకం లభిస్తుంది. ఇటు పుణ్యం చేసుకొని ఆనందం పొందటమైనా అటు పాపం చేసుకొని నరకం అనుభవించటమైనా మనచేతిలోనే ఉంటుంది.

* పిల్లి ఎలుకను వెంబడిస్తే ఎలా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుందో అలాగే అరిషడ్వర్గాలకు మానవుడు దొరక్కుండా ఉండాలి

శాడి వెంకట కృష్ణారావు

* జననీ జనకులను నిందించడం కంటే వేరొక ఘోర పాతకం లేదు.

* ఇళ్లూ,భూములూ కొనాలనిఎంత పోటీపడుతున్నారో అంత పోటీ భక్తిలో ఉంటే ఎంత బాగుంటుంది!

* ఉత్కృష్టమైనది మానవ జన్మట! ఆ ఉత్కృష్టత నాకేమీ కన్పించడంలేదు. ఈ దేహం నశ్వరమైందని తెలిసికూడా భగవంతుని ధ్యానించకుండా నీతిబాహ్యాలయిన కార్యాలొనర్చడం ఎంత శోచనీయం? నిజంగా మానవుడంతటి అవివేకి నాకు కన్పించడంలేదు.

* కీర్తికాంత కొందరికి, ధనాశ కొందరికి, సిద్ధులపై ఆసక్తి కొందరికి. ఇవన్నీ వ్యర్థాలయినవి. భగవన్నామ స్మరణం ఒక్కటే మోక్షానికి మూలమైంది.

* కొన్ని వాచీలు కీ ఇవ్వకుండా తిరుగుతాయి. కొన్ని వాచీలకు రోజూ కీ ఇవ్వాలి. సంఘాన్ని పరిత్యజించి నిర్జనప్రదేశంలో మౌనంగా ఉండి భగవంతుణ్ణి సేవించినా మోక్షం లభిస్తుంది. సంసారంలో ఉండి భగవంతుని ప్రతిరోజూ సేవించినా ముక్తి లభిస్తుంది.

* భక్తిభావంతో మనం కాలం గడిపితే అరిషడ్వర్గాలు మన చెంతకు చేరలేవు.

* గోంగూరాకులు ఎంత తమాషాగా దొంగిలించావురా అని తల్లి పిల్లవాడి నైపుణ్యానికి మెచ్చుకొని ఆనందించినట్లు

పెరిగి పెద్దవాడై సెంట్రలు జైలుకి వెళితే ఆనందిస్తుందా? అందుకే చిన్ననాడే రవ్వంత దొంగతనం చేసినా శిక్షించి, పిల్ల వాడికి మంచి శిక్షణ ఇచ్చి పెంచితే ప్రయోజకు డవుతాడు.

* అయస్కాంతం చెంతకు ఇనుపముక్క చేరేటట్లే, పల్లాన్ని చూసి నీరుపారేటట్లే భగవంతునిపై నిజమైన భక్తుని మనసు సదా లగ్నమై ఉంటుంది.

* నిజంగా కళ్ళకు ఏదీ కన్పించదు. వెలుతురు సహాయం తోనే దేనినైనా చూడగలుగుతాం. ఆవిధంగానే నీకు ఎంత ప్రజ్ఞ ఉన్నప్పటికీ దేవుని సహాయం లేకపోతే రాణించలేవు.

* దిక్సూచి ఏసమయమందైనా ఉత్తరదక్షిణాలనే చూపించే టట్లు అసలైన భక్తుడు సంసారంలో ఉన్నా సన్యాసంలోఉన్నా ఆయన మనస్సు భక్తిమీద, భగవంతునిమీద పోతుంది.

* తల్లిదండ్రులు పిల్లలందరినీ సమానమైన ప్రేమవాత్సల్యా లతో చూసేటట్లు ఏమతంవారైనా నిజమైన భక్తులందరిని భగవం తుడు సమానప్రేమ వాత్సల్యాలతో చూస్తాడు. ఏమతంవారు ఏవిధంగా పూజిస్తే భగవంతుడు ఆవిధంగా దర్శనమిస్తాడు.

* ఆముదాన్ని వాసనచూస్తే ఎంత వెగటుకల్గుతుందో ఉసిరి కాయగాని చింతకాయగాని ఎవరైన తింటున్నపుడు చూస్తే ఎట్లా నోరు ఊరుతుందో ఆవిధంగానే ఐహిక సుఖాలంటే అసహ్యించుకొని ఆముష్మిక సుఖాలకై ప్రతి మానవుడు ఉవ్విళ్ళూరాలి.

* ఒక శిల్పి తన నైపుణ్యంతో భగవంతుని విగ్రహాన్ని ఎట్లా చెక్కుతాడో, ఒక చిత్రకారుడు కుంచెతో ఎట్లా చిత్రిస్తాడో, ఒక కవి తన కవిత్వంతో మన కనులముందు ఎట్లా సాక్షాత్కరింపజేస్తాడో అట్లాగే ప్రతిమానవుడు నిగ్రహం, భక్తి అనే సాధనాలద్వారా భగవంతుని సాక్షాత్కారం పొందాలి.

* భగవంతుని పాదపద్మాలు పట్టుకొని ఆనందించాలన్నా, మోక్ష ఫలాన్ని అనుభవించాలన్నా భక్తితో మెలగాలి. ఐహిక సుఖాలు మనకు తరచు అడ్డువచ్చినా ఆ ఒడుదుడుకులను అతి జాగ్రత్తగా తప్పించుకొంటూ ఆముష్మిక సుఖాలను అందుకొని ఆనందించాలి

* చాతక పక్షులు మేఘాలకై కాచుకొని కూర్చున్నట్లు, చకోర పక్షులు వెన్నెలకోసం ఎదురుచూసేటట్లు, భక్తుడు ఎల్లప్పుడూ భగవంతునికోసం వేచివుండాలి.

* తమ కవిత్వాన్ని ఇతరులు శ్రద్ధతో చదివినా, తమ చిత్రాలను పరులు ఆసక్తితో తిలకించినా, తాము గానంచేసిన పాటను శ్రోతలు చెవులు రిక్కించి ఆనందించినా తాము చేసిన కార్యాన్ని తమతోపాటు ఇతరులు కూడా తృప్తిచెందినా వారు అమితానందాన్ని ఎట్లా పొందుతారో అట్లాగే భగవంతుడు సృష్టించిన ప్రతిజీవిని ప్రేమతో చూస్తూ మనోవాక్కాయ కర్మలచే హింసింపకుండా ఉంటే భగవంతుని దయ మనమీద ఎల్లప్పుడూ ఉంటుంది.

* గాలం ముల్లుకు పెట్టిన ఎరనుచూసి భ్రమపడి చేప తిన బోయి తన ప్రాణాన్నే పోగొట్టుకుంటుంది. ఎరవంటి ఇహ సుఖాలకు తాత్కాలికంగా లోనై ముల్లు అనే నరకంలో చిక్కుకుంటారు. మోక్షానికి మూలమైన మానవజీవితాన్ని వ్యర్థం చేసుకుంటారు.

* చర్మచక్షువులు,జ్ఞానచక్షువులు కాగలిగితే ఆ పరమానందం వేరు. ఆ హృదయం ఎంతో నిర్మలంగా ఉంటుంది.

* ఈనాటి మానవుడు ఏవిధమైన తప్పుచేసినా దానినిఒప్పుగా సమర్థించుకోగలిగే తెలివితేటలు పొందాడు.

* ఫ్యాను తిరుగుతూఉండగా దానిరెక్కలు కన్పించకుండా గాలి వస్తుంది. ఆ విధంగానే భగవంతుడు మనకు కన్పించ కుండా మనలను రక్షిస్తూ ఉంటాడు.

* మనసు అనే మీటను ఆపి ఐహికసుఖాలను వదిలితే భగ వంతుని దర్శనం కల్గుతుంది.

* మరణం తథ్యం. అందువల్ల మరణం తరువాత మానం శాశ్వతానందం పొంది స్వర్గాన్ని చేరాలంటే ఈ క్షణంనుంచైనా పాపం చెయ్యకు. భక్తితో దేవుని స్మరించు.

* కడుపునిండా అన్నంతిని అరుగుతుందా, అరగదా అనే ఆలోచన లేకుండా మన నిత్యకృత్యాలలో ఏవిధంగా నిమగ్న మైపోతామో ఆ విధంగానే సంసారంలో ఉన్నా స్వార్థమూ,

—తాడి వెంకట కృష్ణారావు

అమితాశలలో తగుల్కోకుండా సర్వదా భగవత్ చింతనతో కాలం గడపాలి.

* సైకిలు మిషనుముందు కూర్చొని అక్షరాలు నేర్చుకొనేటప్పుడు ఎప్పుడు ఉత్తరం సైకిలు చేద్దామా అని, హార్మోనియం మెట్లు నేర్చుకొనేటప్పుడు ఎప్పుడు పాటలు వాయించేద్దామా అని ఎంత ఆతృత వుంటుందో భక్తి అనే భావంలో కూడా అట్లాగే మునిగి తేలుతూ భగవంతుని ఎప్పుడు దర్శిస్తామా అనే ఆసక్తి, ఆవేదనా ఉండాలి.

* చవిటి నేలపై పడిన వాన ఉప్పునీరుగాను, రేగడి నేలపై పడిన వాన మంచినీరుగాను ఎట్లా మారుతుందో, అట్లాగే ఒకే విషయం అవిద్యావంతుడు చెప్తే పరిహసిస్తారు. విద్యావంతుడు చెప్తే పరిగ్రహించి ప్రశంసిస్తారు.

* నిర్లక్ష్యంగా వుంటే లక్ష్యాన్ని చేరటం అసంభవం. అలక్ష్యం చేయక సలక్షణంగా కార్యాన్ని నిర్వహిస్తే లక్ష్యాన్ని చేరుతావు.

* శౌర్యంవున్నా రణరంగంలో చేతిలో ఆయుధం ఉండాలి. ఉత్కృష్టమైంది మోక్షానికి మూలమైంది మానవజీవితమైనా భక్తి ఉండాలి.

* ప్రతి చిన్న విషయంలోనూ నీవు జాగరూకుడవై వుంటే పెద్ద పెద్ద కార్యాలలో సహితమూ సునాయాసంగా విజయాన్ని సాధించగలుగుతావు.

* తింటానికి తిండిలేకపోయినా, ఉండటానికి ఇల్లు లేక పోయినా ఉండవచ్చును గాని, పుట్టిన పిల్లలు వక్రమార్గం పట్టి తిరుగుతుంటే పరులు చెడ్డగా చెప్పుకోవటం కంటే వేరొక దుఃఖం తల్లిదండ్రులకు లేదు.

* పందికి పన్నీరు పోసినా అది బురదగుంట వదలదు. కుక్క తోక బద్దలతో కట్టినా దాని వంకర పోదు. అట్లాగే విద్య వున్నా జ్ఞానంలేనివాడు పశుప్రాయంగా ప్రవర్తించక మానడు.

* ఆకలివేస్తే ఎంత బాధపడతామో భగవంతునికోసం భక్తుడు అంతగా తపనచెందాలి.

* భక్తుడు కొన్ని కష్టాలనుభవించక తప్పదు. కష్టాలనే ప్రవేశ పరీక్ష ప్యాసయితే శాశ్వతసుఖం తథ్యం.

* డిగ్రీలు జ్ఞాపకశక్తికి చిహ్నాలు. ఉద్యోగాలకు కొలత పాత్రలు.

* తల్లిదండ్రులను లక్ష్మీనారాయణులుగా భావించి పూజించకపోగా హృదయంలో అగ్ని రగిలిస్తే తగిన ప్రతిఫల మనుభవిస్తారు.

* దేశం నలుమూలలా నీకీర్తి వ్యాపించినంతనే ఆనందంతో హద్దులుదాటి అహంకారంతో ఎగిరి పడవద్దు. అందరికీ తలలో నాల్కలా మునుపటి మాదిరి నమ్రతగా వుంటే నీ ఔన్నత్యం ఎంతో అధికమవుతుంది.

* అరిషడ్వర్గాలను అంటనీయకుండా మనసు భగవంతునిపై లగ్నం జేసి జీవితాంతం ఆయన పాదసన్నిధిలో గడిపితే ఎంత ధన్యతో, మాతృదేశ రక్షణకై రణరంగంలో ఆనందంతో అసువులు బాసినా అంతటి ధన్యత పొందుతాం.

* పాపులను పవిత్ర నదీమతల్లులు, భూమాత ఓర్పుతో ఏ విధంగా భరిస్తున్నారో, ఆ విధంగానే పిల్లలు చేసే దూషణలు, చెడుగులను తల్లిదండ్రులు ఓర్పుతో భరిస్తారు.

* మానవుడు సౌధాన్ని నిర్మించడం చిత్రం. పిచ్చుక, ఆకు చివరగాని కొమ్మచివరగాని గూడును నిర్మించటం అంతకంటే విచిత్రం. దేవతలుకూడా మానవజన్మ దాల్చి చివరకు మోక్షం పొందుతారని అంటారు గదా! అట్లాగయితే విశిష్టమైన మానవ జన్మలో భగవంతుని ప్రతిదినమూ పదినిముషాలైనా ధ్యానించక పోవటం అన్నిటికంటే అతి విచిత్రమైనది.

* పుత్రుడు నిష్ప్రయోజకుడైతే తల్లిదండ్రులబాధ బడబానలంలా ఉంటుంది పుత్రుడే దుర్మార్గుడైతే గుండె పగిలినట్లుంటుంది.

* ప్రాణం తీయటం తేలికే. ప్రాణం పోయటం అసంభవం. ఖర్చుపెట్టటం అతిసులువు, సంపాదించటం అతికష్టం. వ్రతం విఘ్నం చేయటం ఎంతో తేలిక. వ్రతం నిర్విఘ్నంగా పూర్తిగావించటం అతి కష్టం. చెడ్డనిపించుకోవటం క్షణం పట్టదు. మంచనిపించుకోవటం మహాకష్టం. అట్లాగే అందాలరాశిపై

మనసు మళ్ళించటం అతి సునాయాసం. కాని బంగారు భగవంతునిపై మనసు మరల్చటం మహాకష్టం.

* కమ్మరి వంకరగా వున్న ఇనుపముక్కను ఎర్రగా కాల్చి ఎట్లా సమ్మెటతో మోది సరిచేస్తాడో అట్లాగే మనలోవున్న అవగుణాలను భక్తితో తొలగించుకొని మనిషిగా మారాలి.

* ఎండినబెండ చిట్లక మానదు, పాపం పండిన పతనంతప్పదు.

* మనచుట్టూ వీచే గాలినే నీవు చూడలేకపోతున్నావు. మనలోఉన్న భగవంతుణ్ణి ఇట్టే చూపించమంటే ఎట్లా? "భగవంతుడు లేడు" అంటే "గాలి లేదు" అని నేనంటాను. నీవేమంటావు?

* బంగారాన్ని పుటంపెడితే వన్నె వచ్చేటట్లుగా భగవంతుడూ అప్పుడప్పుడూ కష్టాలు పెడితేనేగాని మంచిమార్గంలో నడవలేం.

* దైవాన్ని మించినది మాత, మాతను మించినది మాతృభూమి.

* భక్తి ఇసుమంతైనా కలిగితే భగవంతుని కీర్తించు. నిర్మలామైన, నిశ్చలమైన భక్తి అలవడకపోయినా అతికీ అతకని మనసుతోనైనా ఆ పరమేశ్వరుని కీర్తించు. కొంతకాలానికి భక్తిమార్గంలో గమ్యం చేరకపోయినా కొంతదూరమైనా చేరుతావు.

* నిస్సారమైన సంసారంలోపడి ఎంతో సారమనుకొని ఆనందిస్తావా ? స్వర్గ సౌఖ్యానికి బదులు యమయాతనలు అనుభవించటానికి అర్రులు చాస్తున్నావా ?

* కాకుల గుంపులో కోకిల ఉండగలదా? కోకిల కంఠం కాకులకలవడుసా? ఆవిధంగా భగవంతునిపై లగ్నమైన మనసు బాహ్యప్రపంచమందుండగలదా? బాహ్యప్రపంచమందు తగుల్కొన్న మనసు ఆధ్యాత్మికానందం పొందగలదా?

* అర్ధాంగి అనుకూలమైనదైతే జీవనసమరంలో అపజయమంటూ ఉండదు.

* ఒకరికి చెప్పాలి, ఒకరితో చెప్పించుకోకూడదు అని డబ్బుగాని హోదాగాని ఉన్నవారికి ఎట్లా ఉంటుందో అట్లాగే ఉన్నవారు ఒకరికి పెట్టాలిగాని ఒకరినుండి గుంజటానికి ప్రయత్నించకూడదు.

* మనం ప్రతిరోజూ ఆహారాన్ని తీసుకొని ప్రాణాన్ని ఎట్లా నిలబెట్టుకుంటున్నామో, ఆవిధంగానే రోజు కొక సారైనా భగవన్నామాన్నిస్మరిస్తే జీవితం సుఖమయమవుతుంది.

* సంసార విముఖత గల్గి సంఘాన్ని పరిత్యజించి మౌనముద్రలో ఉండి నిర్మలత్వంతో భగవన్నామం జపించటం కొన్ని జన్మల తపఃఫలమే.

* మనలను సరైన బాటలో నడిపించేదే సద్వ్యమర్శ.

* కోకిల "కూ" అంటే "కూ" అని ఎట్లా అంటుందో భగవంతుడు మన మనసులో మెదిలితే చాలు పిల్చినట్లుగా భావించి ఆయన నామాన్ని స్మరించాలి.

* గౌరవం అనే పంజరంలో బందీలై వుండటంవల్లనే ఎక్కువమంది పాడుపనులు చేయకపోవటానికి కారణం.

* పదవీవ్యామోహం, కామదాహం పతనహేతువులు. భగవంతునిపై భక్తివిశ్వాసాలు ఆత్మోన్నతికి, హేతువులు.

* హృదయంలోనే దేవాలయం నిర్మించు. దేవుని ప్రతిష్ఠచేసి మనోనేత్రాలతో దేవుని చూస్తూ పూజచేసినవాడే ధన్యుడు. హృదయపూర్వకమైన భక్తి మనసులో లేకుండా పదిమందీ మెచ్చుకొనే భక్తికి ముక్తిలేదు. హృదయ దేవాలయం నిర్మించుకోవటానికి నీవద్ద శక్తి లేకపోతే శారీరక నేత్రాలతో కొంతకాలం భూమిమీద నిర్మించిన దేవాలయంలో దేవుని పూజించు. తరువాత హృదయ దేవాలయం నిర్మించి, దేవుని నిల్పి సదా ధ్యానిస్తూ ఆత్మానందాన్ని పొందవచ్చు.

* పరిస్థితులు విపరీతమైనపుడు నీవు మాట్లాడిన ప్రతిమాటా విపరీత పరిణామాలకు దారితీస్తుంది.

* బ్రతికి చెడినవారితో బాగా స్నేహంచేసినా తప్పులేదు కాని చెడి బ్రతికిన వారితో స్నేహం ముళ్ళపై పాన్పువంటిది.

* కుక్కలు ఎన్ని మొరిగినా ఏనుగు లెక్కచేయకుండా తన మార్గంలో తాను ఎట్లా పోతుందో అట్లాగే మానవుడు భక్తి మార్గంలో నడచిపోవాలి.

* ఏకాలానికావాతావరణం, ఏవయస్సుకామనసు ఉండటం సహజం.

* మాతృమూర్తి విచారాన్ని తొలిగించి సంతోషాన్ని కల్గించటం ఎంత అదృష్టమో! భరతమాత కన్నీటిని తొలిగించి ఆనందజ్యోతిని వెలిగించటం కూడా అంత అదృష్టం.

* కోడలు అత్తవారింటిలో కొంత స్వాతంత్ర్యం త్యాగం చెయ్యాలి. అల్లుడు అత్తవారింటిలో కొన్నికోరికలు త్యాగం చెయ్యాలి. ప్రతిపౌరుడు దేశంకోసం కొంత స్వార్థాన్ని త్యాగం చెయ్యాలి. అప్పుడే అంతా ఆనందమయంగా ఉంటుంది.

* సంశయాలుంటేనే ఆలోచనలు. ఆశలు ఉంటేనే ఆవేదనలు. ప్రోత్సాహం ఉంటేనే అమితోత్సాహం.

* ఎవరేమి చెప్పినా ఆసక్తితో, అభిమానంతో వినాలికాని మంచిని గ్రహించి చెడ్డను విడనాడటం ఎంతో ఉత్తమం.

* ఒకవ్యక్తి వెలుగు కిరణాలలో ప్రవేశించాలన్నా చీకటి తెరలలో చేరుకోవాలన్నా ప్రచారం ప్రముఖ పాత్ర వహిస్తుంది

* డబ్బుగాని, హోదాగాని ఉన్నవ్యక్తి చెప్పేమాటలు న్యాయంకాదని వినకపోయినా, చెప్పినపని సమంజసంకాదని

చేయకపోయినా, సమయంచిక్కినప్పుడు పగతీర్చుకోవడానికి ప్రయత్నిస్తాడు. పరులకు మనలనుగురించి ఎంతనీచంగా చెప్పటం సాధ్యపడుతుందో అంతనీచంగా చెపుతాడు.

* ఎవరేమన్నా పడు. ఎదురు చెప్పకు. కాలం బాగాలేదు. పడినవాళ్ళు చెడిపోరు. నీధ్యేయాన్ని నీవుసాధించు.

* తనయులు తమ తల్లిదండ్రులపై ఎంతవిశ్వాసం చూపిస్తారో అంతవిశ్వాసం ప్రతిఒక్కరూ భగవంతునిపై చూపించాలి.

* మనం నిద్రించిన తర్వాత మనచుట్టూ ఉన్నవారు ఏమి చేస్తున్నారో మనకు తెలియనట్లే మనం మరణించిన తర్వాత ఈ లోకంతో మనకున్న బంధాలు వాటికవే తెగిపోతాయి. ఇందులో మొదటిది తాత్కాలిక నిద్ర, రెండవది శాశ్వతనిద్ర.

* తప్పుచేశావని చెపితే నీరైపోతావు. తప్పుచేసినా ఒప్పు చేశావని స్తుతిస్తే ఉబ్బితబ్బిబౌతావు. నిన్ను అనేదేముంది. స్త్రీనైజమే అది!

* పనికిమాలినది, ధూళితోనైనా పోలదని అనుకొన్నది, ఒక్కొక్క సమయంలో ప్రధానపాత్ర వహిస్తుందనటంలో సందేహం అణుమాత్రమైనా లేదు.

* సజ్జనుడు ఎప్పుడయినా ఒకర్ని సకారణంగాగాని అకారణంగాగాని బాధిస్తే తరువాత పశ్చాత్తాపపడి వానిపై నిండు ప్రేమకలిగి హృదయం క్షోభించక మానదు.

* భగవంతుణ్ణి పరిపూర్ణ విశ్వాసంతో సదాస్మరిస్తున్నవారికి బాధలు, బంధాలు సడలిపోతాయి.

* తెరచాప, గాలి సహాయంతో పడవ ఏటికి ఎదురుగానైనా సులభంగా సాగిపోతుంది. అట్లాగే "భక్తి" అనే తెరచాప "దేవుని కరుణ" అనే గాలి సహాయంతో "సంసారం" అనే పడవ "కష్టాలు" అనే ఏటికి ఎదురుగానైనా అతి తేలికగా సాగిపోతుంది.

* మాతృ సేవ ఎంత ఉత్కృష్టమైందో దేశ సేవ కూడా అంత ఉత్కృష్టమైంది.

* అన్ని దైవాలలో అగ్రస్థానం మాతృదేవిదే. అన్ని త్యాగాలలో మించిన త్యాగం మాతృదేశం కోసం చేసిందే.

* మాతృమూర్తి కన్నీరు కార్చటానికి నీవు కారకుడవైతే ఆ కన్నీటి కాల్వలో చిక్కుకొని మునుగుతూ, తేలుతూ ఉక్కిరి బిక్కిరి అయిపోతావు జాగ్రత్త.

* యుగయుగానికీ ధర్మం నశిస్తూ అధర్మం పెచ్చు పెరుగుతున్నట్లే రోజు రోజుకూ విశాల హృదయం నుంచి సంకుచిత తత్వంలోకి జారిపోతున్నాడు మానవుడు.

* కలానికి పాళీ చివరనున్న మొనఆధారం. మనిషికి అతనిలో ఉన్న నడవడి ఆధారం.

* ఇతరులు సుఖాలు పొందుతుంటే మనం బాధపడకూడదు. కాని వారు కష్టాలు పడుతుంటే అందులో పాలు పంచుకోవడం, ఉదార్చటం మన ధర్మం.

* పరీక్ష ఫలితాలు తెలిసేముందున్న ఆలోచనా, ఆరాటం పరీక్షల ముందుంటే మంచి మార్కులతో కృతార్థుడవవుతావు.

* పరువు పోగొట్టుకొనే కాలమొస్తేనే గర్వంగా ప్రవర్తిస్తారు. ఎంత ప్రజ్ఞ ఉన్నప్పటికీ అంతా భగవంతుని కృపగానే భావించి వినయంగా ఉండటం మంచిది.

* తన తల్లిని అవమానిస్తుంటే చూస్తూ ఊరుకోవటం ఎంత నీచమో మాతృభూమిని కబళించటానికి యత్నించే వారిని ఎదుర్కోకుండా కూర్చోవటం కూడా అంతనీచమే.

* చావంటే భయమెందుకు ? నీకు చావు తప్పదు. ఇప్పుడో మరొకప్పుడో ! ఎందుకు నీకీ తాపత్రయం?

* కళ మనిషికి సౌందర్యాన్ని, ఆత్మానందాన్ని, అద్వితీయమైన తృప్తిని ఇస్తుంది.

* ఇతర దేశాలలో ఉన్నపుడు మాతృభాష వింటే ఎంతటి ఆనందోత్సాహాలు కల్గుతాయో అంతటి అభిమానం, ఆనందం ఎల్లప్పుడూ మాతృభూమిపై కూడా ఉండాలి.

* రామనామాన్ని త్రికరణ శుద్ధిగా జపిస్తే సర్వవేళలా సుఖసంతోషాలు లభిస్తాయి. రామనామ స్మరణ ఒక్కటే నీ పరలోక యాత్రలో పరమపూజనీయమైన పాత్ర వహిస్తుంది.

* భార్యా పిల్లలు, చుట్టపక్కాలు, బంధుమిత్రులు-వీరంతా

తాడి వెంకట కృష్ణారావు

ఎవరు ? నీవు మరణించిన తరువాత నీకూ వారికీ ఏమిటి సంబంధం ?

* స్వతంత్రంగా బ్రతుకు, లేకపోతే నీ భావాలు కూడా నీలాగే బానిసత్వంలో ఉండి పోతాయి.

* వెలుప్రచాలు కన్న లోతుచాలు ఎట్లామంచిదో అట్లాగే పైపై భక్తి కంటే అంతరాత్మలో ఉన్న భక్తి ప్రబలమైనది.

* ఒక కార్యాన్ని సాధించటానికి కనీసపు వీలున్నప్పటికీ ఇతరుల సహాయం కోరకుండానే స్వయంగా కృషి చేస్తాడు. ఏమీ వీలు లేనప్పుడు మాత్రమే అన్యులను అర్థిస్తాడు.

* ఈ కలికాలంలో ధర్మానికి తావులేదు, అధర్మం ముందు ధర్మం సిగ్గుపడవలసిందే. చిట్టచివరకు ధర్మానికి తగిన ప్రతిఫల ముంటుందేమోనని అంటాడు శిక్షింప బడిన నిరపరాధి.

* నీవూ నేను అనే భేదం కల్పించి, కులమత తత్వాలు, ముఠాతత్వాలు రేపి సమైక్యతకు భంగం కలిగించే ద్రోహులనే ఈ సంఘం ఎంతో గౌరవిస్తున్నది.

* తప్పని తెలిసినా మాయవల్ల తప్పుచేసి మరుక్షణం లోనే పశ్చాత్తాప పడతాం.

* స్వాతి ముత్యపుచిప్పలోపడిన నీటిబిందువు ముత్యమైనట్లు భక్తి రసామృత వృష్టివల్ల ఆత్మ పరిశుద్ధ మవుతుంది

* తాతలనాడు నేతులు త్రాగామంటే ఏం ప్రయోజనం ? నీ పరిస్థితి ఏమిటో ఏ విధంగా జీవిస్తున్నావో సంఘానికి తెలుసు. నీపూర్వవైభవాన్ని స్వయంగా చెప్పుకుంటే చులకనై పోతావు. నీ వెలుగు నీడలను గురించి చెప్పుకొంటే ఇతరులు చెప్పుకోవాలి.

* అధర్మాన్ని, అన్యాయాన్ని, అక్రమాన్ని ధైర్యంగా ఎదుర్కో. చివరకు నీకు విజయం లభిస్తుంది.

* నీకు ఇబ్బందులు కలుగుతాయనే భయంతో ఇతరులకు బాధ కల్గించటం భావ్యంకాదు.

* స్వరాజ్యాన్ని స్వారాజ్యంగా మార్చాలంటే ప్రథమంగా అవినీతి నిరోధకచర్యలు తీసుకోవాలి. లంచగొండితనం ఏనాడైతే సమసిపోతుందో ఆనాడే ప్రజలు సుఖపడతారు. అప్పుడే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది.

* పాదరక్షలతో ముళ్ళున్నచోట నడిచినా ఏమీ ఇబ్బంది లేనట్లే నిస్స్వార్థంతో ఏపనిచేసినా అది శోభిస్తుంది.

* ఒక వస్తువు చేయి జారిపోయినప్పుడుగాని దాని సంపూర్ణమైన విలువ గ్రహించలేం. అట్లాగే తల్లిదండ్రులు బ్రతికి ఉండగా వారి విలువ తెలియదు.

* నేతిబీరకాయలో నెయ్యి ఎంతఉందో కపట సన్యాసిలో అంత భక్తి ఉంటుంది.

* బెల్లం ఉంటే చీమలు వదలనట్లే, ఋణగ్రస్తులైతే రుణదాతలు వదిలిపెట్టరు.

* భగవంతునిపై మనసు కుదరాలంటే తగిన ప్రశాంత వాతావరణం ప్రధానంగా ఉండాలి.

* ఏగడ్డికరిచయినా సంపాదిస్తున్నవాడే ఘనుడు. లేనివాణ్ణి గడ్డిపోచగానైనా చూడరు.

* ఒకరు చేసేపని ఒకరికి నవ్వుగా ఉంటుంది. నవ్వుతున్న వారిని చూస్తే అవివేకమనిపిస్తుంది.

* ధర్మంగా ఉందామనుకొన్నా తన వ్యవహారం వచ్చేటప్పటికి మనసు అధర్మం వైపే మొగ్గుచూపటం చాలా ఆశ్చర్యం. మాయవల్ల మానవుడు మర్మాన్ని గ్రహించలేకపోతున్నాడు.

* బంధాలున్నంతవరకే బాధలు.

* కరివేపాకును సువాసనకోసం చారు కాచేటప్పుడు వేసి అన్నంలో పోసుకొనేటప్పుడు తీసిపారవేసినట్లే నిపుణుడైన వానిని యుక్తిపరుడు తన కార్యార్థం సమయానికి వినియోగించుకొని వదలివేస్తాడు.

* పదిమందికి తెలిసేటట్లు భక్తునిలా పూజలుచేస్తూ చాటుగా ఖూనీలుచేసినా ప్రాణం పోస్తున్నాడంటారు. పీకవరకూ విషాన్ని ఉంచుకొని పైకి మధురాతి మధురంగా మాట్లాడుతూ

ఎన్నికొంపలు కూల్చినా, కొంపలు నిలబెడుతున్నాడంటారు. లోకంపోకడే ఇది!

* ఒక వ్యక్తినిగాని, ఒక సంఘాన్నిగాని ఒకేసారి నియమ నిబంధనలన్నీ రుద్ది తీర్చిదిద్దాలనుకోవడం విప్లవానికి మూలం.

* ఈనాడు ధనధాన్యాల కిస్తున్న విలువ విద్యా సంస్కారాలకు ఇవ్వకపోవటం విచారకరం.

* మనసులనుబట్టి కొందరు మనుషులు నడుచుకొంటారు. మనుషుల ననుసరించి కొందరి మనసులు నడుచుకొంటాయి.

* ఉన్నవాడు ఉన్నదగ్గరేఉన్నా ఊహాలుమాత్రం ఊళ్ళేలతున్నాయి. అన్నీ అమాంతంగా మింగేద్దామని దూకితే ఏదీ దక్కకుండా పోతుంది.

* ఇసుక నేల దున్ని బాగుపడినవారు, బంక నేల దున్ని చెడిపోయినవారు లేనట్లే. భగవంతునిపై భక్తి విశ్వాసాలతో జీవితయాత్రచేసి చివరకు చెడిపోయినవారూ, దుర్మార్గదుష్టత్వాలతో కాలం గడిపి ఆఖరుకు బాగుపడిన వారూలేరు.

* బంగారానికి గీటుపెడితే మంచిదో కాదో తెలుస్తుంది. అయస్కాంతాన్ని పట్టిస్తే నాణెం ఎంతమంచిదో తెలుస్తుంది. మెతుకులు నొక్కి చూస్తే అన్నం ఉడికిందో లేదో తెలుస్తుంది. అట్లాగే ఒకరి మంచి చెడ్డలు వారి మర్యాదను బట్టే, మాటను బట్టే తెలుస్తాయి.

* ఒకరికి విచారమైంది మరొకరికి వినోదం అవుతుంది.

* నిద్రలో నీపై చీమ పాకినా, నిన్ను దోమ కుట్టినా నీవు మేల్కోకుండానే తొలగిస్తావు. అట్లాగే ఎక్కడ ఉన్నా ఏమి చేస్తున్నా మాతను మాతృ భూమిని మరువకూడదు.

* ఇతరులను నీఆధీనంలో, నీచెప్పుచేతలలో ఉంచుకోవాలని ప్రయత్నించకు. నీమంచితనంతో వారే నిన్ను మనసారా అభిమానించి నిన్ను అనుసరించాలని కోరుకోవాలి.

* చక్కగా ముస్తాబై, గర్వంగాతిరుగుతూ,గడుసుగా మాట్లాడితే సరిపోదు. ఒకసారి మన శాస్త్రజ్ఞులను జ్ఞప్తికి తెచ్చుకుంటే మహత్తరమైన వాటిని కనిపెట్టి ప్రపంచానికి ఎంత మేలుచేశారో వారి తెలివితేటలు ఎంత గొప్పవో తెలుస్తాయి అప్పుడు నీవు నిష్ప్రయోజకుడవని తెలిపోతుంది సిగ్గుతో తలవంచుకుంటావు, నీలో పట్టుదల పెరుగుతుంది. నీవూ ప్రయోజకుడవవుతావు.

* కొబ్బరికాయలో నీరు ఎట్లాఉంటుందో అట్లాగే భగవంతుడు మనలోనే ఉంటాడు.

* కాళ్ళు తగిలితే పుచ్చకాయ పెరుగుతుంది, గుమ్మడికాయ మురుగుతుంది. ఆ విధంగానే భక్తితో మెలిగితే మోక్షసామ్రాజ్యాన్నలంకరిస్తావు. దుర్మార్గంతో సంచరిస్తే యమయాతనలనుభవిస్తావు.

* అభివృద్ధిలోనికి వస్తున్నవారిని గురించి కొంతమంది సూతోషిస్తుంటే, వారు ఎప్పుడు తప్పటడుగు వేస్తారా, ఎప్పుడు మన

చెవిని పడుతుందా, ఎప్పుడు పదిమందికీ అల్లుదామా అనే ఆత్రతతో సతమతమయ్యేది మరి కొంతమంది.

* వంద రూపాయలలో ఐదు రూపాయలు జారిపోతే ఎట్లాగయినా ఐదురూపాయలు పోయాయిగదా అని మిగిలిన తొంభై అయిదు రూపాయలు చేజేతులా పారవేయలేం కదా! ఆ విధంగానే జీవితంలో తలవని తలంపుగా పొరపాటు చేసి మంచి పేరు రాదు గదా అని చెడ్డగా మారిపోవటం అవివేకం.

* మనిషికి విద్య ప్రధానం, విద్యలేని మనిషికి అన్నీ వింతలే. అటుపై చింతలే.

* పరులకు నీ శక్తికి తగిన విధంగా ఉపకారం చెయ్యి. అందువల్ల అమితమైన ఆనందం, తృప్తి కల్గుతాయి.

* మంచివాని మంచిని గ్రహించలేరు. చులకనగాచూస్తారు. ఎప్పటికైనా ఆ మంచిని గ్రహించి పశ్చాత్తాపపడక మానరు.

* ప్రేయసీ ప్రియులకు ప్రేమోపాసన తీరదు. ఆవిధంగానే నిజమైన కళాకారునకు కళారాధనపై మమత మారదు.

* చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న ధర్మం, న్యాయం ఉన్న ప్రతి కార్యంలోనూ విజయం లభిస్తుంది.

* ఉన్నవారిని పిండు, లేనివారికి పెట్టు.

* అలవాటుపడిన నోటినిగాని, మనసునుగాని ఆపటం చాలా కష్టం.

- తాడి వెంకట కృష్ణారావు

* భర్త భార్యను కొట్టటం, భార్య భర్తను తిట్టటం సమంజసం కాదు.

* బాగుపడేవాణ్ణి చులకనగా చూడటం, చెడిపోయినవాణ్ణి పరిహాసం చేయటం నీచబుద్ధి కాక మరేమిటి?

* నిరుపేదలు ఎంతకష్టపడతారో అనుభవిస్తేగాని అర్థం కాదు.

* నీతులు చెప్పటం ఎంతో సులభం. ఆచరించటం ఎంతో కష్టం. భక్తినిగురించి బోధించటం ఎంతో తేలిక. భక్తితో మెలగటం ఎంతో కష్టం.

* మాటనిలకడలేని మనిషిని కొంతకాలానికి ఎవ్వరూ విశ్వసించరు. నిలకడలేని మనసుతో నీవు ఏపని చేసినా ఏమి ప్రయోజనం ఉండదు.

* నాలో ఏదైనా గర్వం ఉంటే నేను పదిమందిలో అవమానం పొందకుండా అగ్నిలో హారతికర్పూరం హరించి పోయేటట్లుగా నాలో ఉన్న గర్వాన్ని నాలోనే హరించేటట్లు చెయ్యి భగవంతుడా!

* కాలం గడిచిపోయిన తరువాత విచారిస్తే ఏంలాభం? ముందే మేలుకొంటే ఎంతో బావుంటుంది.

* భగవన్నామాన్ని స్మరిస్తూ ఎదురయ్యే సుడిగుండాలను తప్పించుకుంటూ గమ్యాన్ని చేరటానికై ప్రయత్నించు. దేవుడు నీకు తప్పక చేదోడు వాదోడుగా ఉంటాడు.

* అల్లుడు అబ్బాయిలాగా అత్తవారింటో నడుచుకొంటే అంతకంటే కావలసిందేమిటి?

* కాలం మారింది. అప్పటివారికీ ఇప్పటివారికీ మాటలలో గాని, చేతలలోగాని, ఎంతో భేదం కన్పిస్తూంటి. ఈ కొత్తకు, ఆ పాతకు నిరంతరం సంఘర్షణ జరుగుతూనే ఉంటుంది. ఈ కొత్తపాతల మేలుకలయికే పురోభివృద్ధికి మూలం.

* ఎప్పుడూ సుఖమనుభవించేవారికి దాని అసలు విలువ తెలియాలంటే కొన్ని కష్టాలు కూడా పడాలి. అప్పుడే ఆసుఖానికి అర్థం ఏమిటో, దానిలో ఎంతఆనందం ఇమిడిఉందో తెలుస్తుంది. అట్లాగే ఎప్పుడూ కష్టాలుపడేవారు ఒకేసారి సుఖాన్నిపొందితే వారిఆనందానికి అవధులుఉండవు. మొదట్లో కష్టాలు అనుభవించి ఆతర్వాత సుఖం పొందినవారి ఆనందమే గొప్పది.

* జుట్టుచేతికి దొరికిందని సంబరపడకు. నీజుట్టు నీతాతలాంటి వాడి చేతి కందుతుంది. అప్పుడుగాని ఆబాధ అర్థంకాదు.

* ఒకరు ఆచరించి దానిని ఆచరించమని ఆజ్ఞాపిస్తే దానిలో ఒకవిధమైన విశిష్టత, దృఢశక్తి ఉంటాయి.

* ఇప్పటి స్థితిచూసి విర్రవీగిపోతాం. చివరిస్థితి ఆలోచిస్తే మనసు చివుక్కుమంటుంది. గుండెగుభేలు మంటుంది. ఎందుకీ దుర్బుద్ధి అనిపిస్తుంది.

* ఈ సంఘంలో అవివాహిత అయిన స్త్రీ అడుగు తీసి అడుగు వేయాలంటే ఎంత జాగ్రత్త వహించాలో అట్లాగే పేరు ప్రతిష్ఠలు పొందాలనుకొనేవారు కూడా అంత జాగ్రత్తగా నడుచుకోవాలి.

* పిల్లి కళ్ళుమూసుకొని పాలుత్రాగుతూ లోకులు చూడరనుకొంటుంది. అట్లాగే నిండు స్వార్థంతో ఉంటూ పైకి నిస్వార్థంతో ఉన్నట్లు నటించినా కాలక్రమేణా లోకులు గ్రహించకుండా ఉంటారా ?

* ఎంతో ప్రేమతో చూసే మన శరీర మే మనతో రానప్పుడు పేరుప్రతిష్ఠలు, సిరిసంపదలు అంటే ఎందుకంత ప్రాకులాట!! ఎందు కంత పేరాస !

* యవ్వనం పువ్వులాంటిది సుమా!

* వ్యాపారంలో కోపం కూడనట్లే కాపురాలలో కలతలు కూడవు.

* లేకపోతే లేదు అని ఒక్కటే బాధ. అడగలేక అడగలేక ఒకరిని అడిగి లేదనిపించుకొంటే బాధ రెట్టింపవుతుంది.

* తవ్వుకోలతో గడ్డిని ఏవిధంగా నీకి పారవేస్తామో ఆవిధంగానే భక్తితో అరిషడ్వర్గాలను దరికి చేరనీయకూడదు.

* దీపం దగ్గరఉంటే కన్పిస్తారనుకోవటం పొరపాటు. దీపానికి దూరంగా చీకటిలో ఉన్నవారు కన్పించరు. కాని

వారు చీకటిలోఉన్నా దీపందగ్గర ఉన్నవారిని స్పష్టంగా చూడ గలుగుతారు. అలాగే కొందరు తమ తప్పులు తమకు తప్ప ఇతరులకు తెలియవనుకొంటారు. కాని సర్వవ్యాపకుడైన భగవంతుడు చీకటి మాయంతా చూస్తూనే ఉంటాడు.

* అనేక జన్మలలో నీవు ధర్మంగా, న్యాయంగా ఉన్నావు కాబట్టే ఉత్కృష్టమైన మానవ జన్మలో ప్రవేశించావు. ఈజన్మలో కూడా ధర్మం, న్యాయం తప్పకుండా నడిస్తే మోక్షం లభిస్తుంది. ఉత్కృష్టమైన మానవజన్మలో అవివేకివై అడ్డదిడ్డంగా సంచరిస్తే మళ్ళీ నీకు నీచ జన్మలు ప్రాప్తిస్తాయి. వైకుంఠపాళీ ఆటలో పెద్దపాము మింగితే క్రిందకు దిగినట్లు మళ్ళీ నీవు అష్టకష్టాలూ అనుభవిస్తూ అగ్నిపరీక్షలకు తట్టుకోలేవు. జాగ్రత్తగా మసలుకుంటే మంచిది.

* పసిపాపల మాటలు పదుగురికీ ముద్దు. భగవంతుని నామం భక్తులందరికీ ముద్దు.

* కర్రైవంకర పొయ్యి తీరిస్తే, నేరస్థుని వంకర న్యాయస్థానం తీరుస్తుంది.

* ధర్మానికి, న్యాయానికి అడ్డు చెపితే ఎంతటివారినైనా ధిక్కరించు. అంతిమ విజయం నీదే.

* భూమి తనచుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ

ఎట్లా తిరుగుతుందో ఆవిధంగానే మన పాపాలతో మనం నలుగుతూ ఇతరులు చేసే పాపాలుచూస్తూ, వింటూ కాలం గడుపుతున్నాం.

* దేవుడు లేని గుడి భక్తిలేని పూజలు ఒక్కటే.

* ఒక రూపాయి లాటరీకట్టి, మొదటి బహుమతి వచ్చినట్లు, మేడలు మిద్దెలు కట్టినట్లు, భూములు కొన్నట్లుగా ఎంత ఆనందిస్తారో అట్లాగే భక్తిభావంతో భగవంతునికై పరితపించాలి. ఆయన లీలలను తలచుకొని ఆనందించాలి.

* భార్యాభర్తలు తమ ఆంతరంగిక విషయాలు పరులకు చెప్పటమంత అవివేక మింకొకటి లేదు.

* యవ్వనం వరద వంటిది సుమా !

* ప్రజాప్రభుత్వంలోని పౌరులు ఎటు గట్టిగా గాలి వీస్తే అటే వాలిపోతారు.

* బ్రతికి చెడిన వారి ఇంట్లో ఉన్న కుక్క కూడా దాని ఠీవి వదల లేదు.

* దండిగా తిని కండలు పెంచామని దండలుచరిస్తే ప్రయోజనం లేదు. దేశం సస్యశ్యామలంగా సిరిసంపదలతో విలసిల్లాలంటే మనం నిజమైన దేశసేవకులుగా తయారై మాతృభూమిపై మమతతో మెలగాలి.

* ఏదైనా పొరపాటు చేస్తే అది నీకు తప్పని తెలిసినా, పెద్దవారు తప్పని చెప్పినా వెంటనే ఒప్పుకో. కాని దబాయించకు. అది మంచి లక్షణం కాదు.

* నీ మిత్రుడు తప్పుదారిని పడితే ముప్పు వస్తుందని వెంటనే చెప్పు. తర్వాత ఎప్పుడో చెపితే రత్నం చేయిజారిపోతుంది. మట్టిలో కలిసి పోతుంది. తప్పని తెలిసినా ఒప్పుకుని మెప్పు వస్తుందని గొప్పకోసం "ఆహా!" అన్నావంటే ఆ తప్పుకు నీవు ప్రోత్సాహమిచ్చి పాడుచేసినవాడవవుతావు.

* ఎంత వెన్నెలయినా భరిస్తాం. కాని కాస్త ఎండ భరించలేం. ఆవిధంగానే ఎన్నిసార్లు పొగిడినా సహించగలం. కాని ఒక్కసారైనా తెగిడితే సహించలేం. మానవుని సహజగుణం కాబోలు.

* మన సంఘం అప్పుడప్పుడు మేడిపండు మేలిమికి మురిసిపోయి అల్పులకు అగ్రపీఠాసనమివ్వటం అధికులను అవమానపర్చటం జరుగుతుంది. అయినా సరైన సమయం వచ్చేటప్పటికి, మేలిమి అని భ్రమించింది మసిఅని తేలిపోతుంది.

* అయస్కాంతం ఏ విధంగా ఇనుము నాకర్షించు కుంటుందో ఆవిధంగానే భగవంతుడు నిజమైన భక్తులను దరిచేర్చుకుంటాడు.

* రక్తంపిండి, చెమటోడ్చే శ్రమ జీవుల కడగండ్లు తీర్చటానికి శాయశక్తులా ప్రయత్నించు.

-శాడి వెంకట కృష్ణారావు

* తరచ గా తరచగా వెన్నవచ్చేటట్లు సాధన చేయగా చేయగా ఫలితం కనిపిస్తుంది.

* డబ్బున్న కొంతమంది మహానుభావులకు లేని వాళ్ళను గురించి తేలికగా మాట్లాడటమనే జబ్బు ఒకటుంది. డబ్బులేని వాళ్ళను ఉన్నవాళ్ళు ఏ విధంగా గుంజీలు తీయించాలంటే ఆ విధంగా తీయించవచ్చు.

* సొంతంగా సర్వశాస్త్రాలు చదివినా లేని కాంతి, శాంతాని కన్నది.

* బాలల నిర్మలమైన హృదయ ఫలకంపై పడిన ఏ విధమైన భావాలయినా వయసుతోపాటు పెరిగి పెద్దవవుతాయి. అందువల్ల మంచి భావాలను బాలల హృదయ ఫలకాలపై పడేటట్లు చేయటం ముందుముందు దేశానికెంతో శ్రేయస్కరం.

* మధురగానం వింటున్నప్పుడు బయట ప్రపంచాన్ని మరచిపోయేటట్టు భగవంతుని ధ్యానించేటప్పుడు సర్వం మరచిపోవాలి.

* ఉపన్యాసకుడు తనకు తోచిన నూతన భావాలను పదిమందికీ విన్పించేవరకూ ఆగలేడు. రచయిత కాగితంపై వ్రాసే వరకు ఆతపనను తట్టుకోలేడు.

* అరిషడ్వర్గ జ్వాలలలో కాలిపోతున్న ఈ శరీరానికి కాంతి ఏది? కళ ఏ ? రామ నామ స్మరణే దీనికి తగింది.

* ఎంత ప్రజ్ఞగలవాడైనా, ఎంత పేరు ప్రతిష్ఠలు ఉన్నవాడైనా పరస్త్రీ వ్యామోహం వల్లే పతనమై పోతున్నాడు.

* భగవంతుని సృష్టిని ప్రాణప్రదంగా చూడాలి, ప్రేమించాలి కాని హింసింప కూడదు.

* శ్రమించు. అధికంగా శ్రమించు. భగవంతునిపై భారం వెయ్యి. అంతేగాని భగవంతుని విశ్వసించాను సత్ఫలితం రమ్మంటే రాదు.

* గౌరవానికి భంగంరాకుండా ఎంతగానో ప్రయత్నిస్తాడు బ్రతికి చెడిన పెద్దమనిషి.

* నమ్మి విడిచి పెడితే మోసం చెయ్యటం న్యాయంకాదు. నిన్ను నీవే మోసం చేసుకోవటం వంటిది సుమా!

* ఐహిక సుఖాలను దూరంచేస్తూ ఆముష్మిక సుఖాలను దగ్గర జేర్చే సాధనం రామనామమే.

* పాశంతో గోవును కట్టివేసినట్లే భక్తితో భగవంతుని ఆకట్టుకోవాలి. తెంచరాని, తుంచలేని రాగద్వేషాదులను రామనామ స్మరణ ఒక్కటే నామ రూపాలు లేకుండా నశింపజేస్తుంది.

* కెమెరాతో ఫొటో ఎట్లా తీస్తున్నారో అట్లాగే భక్తితో భగవంతుని దివ్యస్వరూపాన్ని తిలకించాలి.

* నిన్ను అవమానిస్తున్నారని అణిగి పోవద్దు. అతిధైర్యంగా ప్రతి ఒక్క అవమానం నీ భవిష్యత్ జీవితమార్గంలో ఒక్కొక్క మెట్టుగా భావించి, సహనం వహించి సాగిపో, సాఫల్యం పొందు తావు.

* కాలం కర్మం కలిసిరానప్పుడు ఎవరెన్ని ప్రయత్నించినా సత్ఫలితం సాధించడం చాలా కష్టం.

* ఎంత ముసలివారైనా చావుందని మరచిపోయి ఆశలతో, దురాశలతో దూకుతారు.

* విమర్శకు వెలవెల పోయేవాడు వివేకవంతుడుకాదు. అర్థంలేని విమర్శ లెక్క చేయనక్కరలేదు. విలువైన విమర్శ మనకెంతో మేలు. విశాలదృక్పథం కల వారికి కావలసిందే సద్విమర్శ.

* ఒకజీవిని ప్రతిక్షణం హింసించటం పరమనీచం, మహా పాపం. అది సంకుచిత తత్వానికి చిహ్నం.

* చిన్నారి పాపల చిరునవ్వులలా నిష్కల్మషత్వంతో మానవుడు తోటి మానవుని ప్రేమించిననాడే ప్రపంచం ప్రేమమయ మవుతుంది.

* ఒకరి సొమ్ము దోచుకుతింటే, ఒకరిపై ఆధారపడితే సిగ్గు

పడాలి గాని చిత్తశుద్ధితో కష్టపడి చేసే ప్రతిపనీ గౌరవ ప్రద మైందే.

* ఒకరిని బలహీనుని చేసి పదిమందీ ఏకమై మీదపడితే బలహీనుని పక్షం చేరి పోరాడు. కష్టాలనుభవించినా సరే అది నీకు అసలైన విజయం.

* విచక్షణజ్ఞానంఉన్న మనిషి - మనిషిగా జీవించటం నేర్చు కోవాలి.

* కన్నీటిని తుడిచి పన్నీటిని జల్లవలసిన వారే కఠినంగా ప్రవర్తిస్తే కాపాడేదెంకెవరు?

* మండుటెండకు తట్టుకోలేని మానవుడు నీడలోనికి పరు గెత్తేటట్లే తన దుర్మార్గాలను పైకి కనిపించకుండా దాచు కొని మానవుడు "మంచిపేరు" అనే నీడ క్రింద ఉండటానికి ప్రయత్నిస్తాడు.

* సుముహూర్తమేమిటి? దుర్ముహూర్తమేమిటి? అష్టమి ఏమిటి? అమావాస్య ఏమిటి? భగవంతుడు సృష్టించిన కాలం అంతా మనకు శుభమైనదే.

* కాసే చెట్టునే నల్గురూ నాల్గురాళ్ళతో కొట్టేటట్లు మంచి పనులను చేసేవారినే నల్గురూ నాల్గుమాటలంటారు.

* నియమాలను పాటించాలేగాని నిగ్రహాన్ని పొందట మెంత? విజయాన్ని సాధించటమెంత?

* పరిశీలనా దృష్టితో ప్రకృతిని పరికిస్తే పరమానందం కలుగుతుంది. పసందైన కవిత్వం పరమానందం నుండే ఉద్భ విస్తుంది.

* మండే సూర్యునిలా మాట్లాడుతూ నిండుచంద్రునిలా ప్రేమతోచూసే మహామహులున్నారు. అల్పుడవై అర్థం చేసుకోకుండా మాట్లాడకు. నిజం తెలుసుకొని మసలుకో.

* ఆడీ, ఆడీ అబద్ధమాడితే ఆ అబద్ధానికి వంద అబద్ధా లాడాలి. అందుకే అసలు అబద్ధమాడకు.

* గడచినకాలం తిరిగి రావటం కలలోనిమాట. విలువైన కాలాన్ని వృథాచేయకుండా వినియోగించుకోవాలి.

* మంచి సంపాదించటం డబ్బు సంపాదించటంకంటే గొప్పది. కాని డబ్బుఉంటే మంచి సంపాదించటం కూడా సులువే.

* దేశభక్తి ప్రతి యువకుని హృదయంలో నాటు కోవాలి. ఆనాడే దేశానికిశోభ. అదే దేశసంపద.

* అర్థంకాకపోయినా అనుకరించటం అధికం. ఆలోచనలు అమితం. ఆచరణలు అల్పం.

* వయసు వచ్చిన నిరక్షరాస్యుడు విద్యకోసం ఎంతతపాతపా పడతాడో, కన్య విద్యావంతుని వరునిగా పొందాలని ఎంతగా ఉవ్విళ్ళూరుతుందో అంతటి మక్కువతోను, ఆసక్తితోను భగవంతునికై ప్రతిఒక్కరూ ప్రాకులాడాలి.

* తేనెటీగలను జాగ్రత్తగాతోలి తేనెను ఎట్లా తీసుకొంటున్నారో అట్లాగే ఐహిక సుఖాలకు దూరంగా ఉంటూ మోక్షానందాన్ని గ్రోలాలి.

* కాలువ పారుతున్నపుడు పైన అలలు ఏవిధంగా కన్పిస్తాయో ఆవిధంగానే మానవజీవితంలో సుఖదుఃఖాలు కల్గుతూనే ఉంటాయి.

* ఒక్కొక్కసారి తీరని అవమానాలను పొందుతాం. ఒక్కొక్కమారు అద్భుతమైన గౌరవాలు అందుకుంటాం. గమ్యాన్ని చేరే ప్రయత్నంలో ముళ్ళబాటలు అడ్డుపడవచ్చు. పూలదారులు దొరకవచ్చు. అన్నిటికీ సిద్ధంగా ఉండే ముందడుగు వెయ్యాలి.

* డబ్బున్నపుడు నీచుట్టూతిరిగి ఆదరాభిమానాలతో, అతి వినయంతో ఆరాధించినవారే నీవు పేదవైనపుడు నీగతిఎట్లా ఉంటుందో చెప్పటానికే చేతకాదు.

* దీపాన్ని చూపు మిరిమిట్లుపోయి, మీదపడి పురుగు ఏమి

అనుభవిస్తుంది? పరస్త్రీలను చూసి పొంగిపోయే పురుషుడు ఎంత అనుభవిస్తాడు?

* నీవు పేదస్థితిలో ఉన్నప్పుడు ఎవరు నిన్ను మనసారా ప్రేమించారో, ఎవరునీకు అండదండగా ఉన్నారో వారే నీకు నిజమైన ఆప్తులు. అవకాశవాదులను విశ్వసించకు.

* పిల్లచెప్పిన చాడీలు తల్లి వినటం నేర్చుకొంటే రేపు అత్తింటికివెళ్ళిన పిల్లద్వారా తల్లివింటూ బాధలు పడవలసి వస్తుంది. అందుచేత ఆ దురలవాటు మొదట్లోనే మాన్పించాలి.

* నిష్కళంకంగా ఉండి నీతులు చెప్పటం సహజసౌందర్యం వంటిది. గోతులు తీస్తూ నీతులు నేర్పటం కృత్రిమ సౌందర్యం వంటిది.

* చల్లని నీటిలోనేకదా విద్యుత్ పుట్టిందని అంటుకుంటే ప్రాణంతీస్తుంది. అంతేగాని నీచకులంలో జన్మించినంత మాత్రాన ఆయన స్థానానికి ఇవ్వవలసిన గౌరవం ఇవ్వకపోతే తగిన ఫలితం అనుభవించవలసి వస్తుంది.

* జననీ జనకులను నిందించే వారితో మాట్లాడినా, చూచినా, తాకినా పాపం కల్గుతుంది.

* తమకున్నంత తెలివి, తమకున్నంత బుద్ధి పరులకు లేదనుకుంటారు. అప్పుడేవారు పతనం చెందటానికి సమయం ఆసన్నమైందని గ్రహించాలి.

* ఒక్కొక్క నాటకంలో ఒక్కొక్కరకమైన పాత్రను ప్రముఖనటుడు నటించేటట్లు భగవంతుడు ఒక్కొక్కమతంలో ఒక్కొక్క పేరుతో అవతరిస్తాడు. నటుడు ఒక్కడే, పాత్రలు మార్పు, దేవుడు ఒక్కడే, పేర్లుమార్పు.

* అన్నదమ్ముల మధ్య, అక్కచెల్లెళ్ళమధ్య, భార్యాభర్తల మధ్య విభేదాలను కల్పించి వినోదంతో చూసి మురిసిపోయే వారికి వినాశకాలం దాపురించిందని గ్రహించాలి.

* నీవు ఎన్నికలలో అభ్యర్థిగా పోటీకి నిలబడేటప్పుడు నీవార్డులో ఉన్న ఓటర్లందరితోను ఎంతమంచిగా ఉంటావో అంతమంచిగా ఎల్లపుడూ ఉంటే సమాజమే బాగుపడుతుంది.

* ఆశలేకపోతే అభివృద్ధిలేదు. కాని దురాశఉండకూడదు. దుర్దినాలు ప్రాప్తిస్తాయి.

* దయామయుడైన భగవంతుని నిందించకు. నీప్రయత్న లోపమే నిన్ను ఈ దుస్థితికి ఈడ్చింది.

* వినయ విధేయతలుగల విద్యావంతుడైనా, ఉదోగస్థుడైనా, ఉన్నతపదవి గలవాడైనా ఉన్నవారిదగ్గర చులకనే.

* జూదమాడి బాగుపడినవారులేరు. బాగుపడినా త్వరలోనే చెడిపోతారు.

- తాడి వెంకట కృష్ణారావు

* భక్తే చిత్రం, భగవంతుడే విచిత్రం, అతని లీలలు మరీ విచిత్రం.

* జీవితంలో క్లిష్టసమస్యలు ఎదుర్కోవటానికి సంసిద్ధుడవై ఉన్నపుడే మనిషిగా మనగలుగుతావు.

* ప్రాయశ్చిత్తం తరువాత పశ్చాత్తాపం కూడదు.

* నీటిలో మొసలిలా ఎందుకలా మిడిసిపడతావు. స్థానం తప్పిందా నీపాట్లు కుక్కలు కూడా చూడవు.

* అడగనిదే అమ్మయినా పెట్టదంటారు. అట్లాగే కష్టాల నుండి కడతేర్చమని వేడితేగాని దేవుడైనా దయదలచడు.

* అత్తమాటవిని అణకువగా ఉండాలని కోడలికుండదు. కోడలిని కన్నకూతురిలా చూసుకుందామని అత్తకుండదు.

* ఆత్మబలమే సమస్త కార్యాలలో వజ్రసంకల్పం వీడనీయదు.

* కలిమిలో దేనినైతే సంతోషంతో త్యాగం చేశామో లేమిలో దానికై తలచుకొని ఆశపడతాం.

* కొందరు కొన్నికొన్ని సిద్ధాంతాలను అనుసరిస్తూ ఉంటారు. ఆ సిద్ధాంతాలను మార్చాలంటే హరిహరాదులకైనా అశక్యం.

* తాము ఎంతపొరపాటు చేసినా కప్పిపుచ్చుకుంటారు. ఇతరుల గోరంత తప్పులను కొండంతలుగా సృష్టించి ఎదుటి వారిని నానాబాధలు పెడతారు. ఇదిమానవసైజం. కాని ఇతరుల తప్పులను వెదికేముందు తాము తప్పులేమైనా చేశామో లేదో ఒకసారి వెనుకకుచూసి ఎదుటివారికి తప్పుని గట్టిగా చెప్పమనండి. అప్పుడు నోరు కదపలేరు. అహంకారం మటు మాయమౌతుంది. సిగ్గుపడతారు. సానుభూతిని ప్రకటించక మానరు.

* అన్నీ ఆకులే. వేపాకు చేదు, చింతాకు పులుపు. అందరూ మనుషులే. మనిషినడతనుబట్టి మర్యాదివ్వటం మన విధి.

* శాంతమూర్తికోపం శాపంవంటిది.

* తెలియకుండా మోసపోయారంటే దానిలో కొంత అర్థం ఉంది. కాని అన్నీ తెలిసే మోసపోవడం అవివేకం.

* నిర్మలమైన మనసుతో, నిశ్చలమైన మనసుతో, మధుర మైన ఆనందంతో భగవంతుని ధ్యానించాలంటే తగిన ప్రశాంతత అవసరం.

* నీకు అధికారం, డబ్బు ఉన్నప్పుడు అందరికీ అతి సన్నిహి తుడులా అగపడతావు. నీవు దుస్థితిలో ఉన్నపుడు ఎవరి దృష్టి లోకి పోజాలవు.

* దూరపు కొండలు నునుపు అని ముచ్చటపడవద్దు. నిదానించి నిజమేమిటో తెలుసుకో.

* కొందరు హాస్యాన్ని సహజంగానే ఒలికిస్తారు. మరి కొందరు హాస్యాన్ని సృష్టిస్తారు. అట్లాగే కొందరికి తలవని తలంపుగా భక్తిఅలవడుతుంది. మరికొందరు బుద్ధిపూర్వకంగా నవనాడులూ బంధించి భక్తితో ఉండాలని ప్రయత్నిస్తారు.

* మంచిని వంచటం తేలికే కాని చెడ్డను ఛేదించటం చాలా కష్టం.

* పనిచేయటం ప్రతి ఒక్కరి ధర్మం. తన జానెడు పొట్ట నింపుకోవడమే కాక తన నీడను తలదాచుకొనవచ్చిన వారందరినీ సక్రమ మార్గంలో నడిపిస్తూ తాను నడవటం ప్రతి ఒక్కరి విధ్యుక్తధర్మం.

* అరిషడ్వర్గాలను నిరసించి దరిజేరనీయకుండా ఉంటే భగవంతుని కరుణకు పాత్రులవుతారు.

* ఆత్మవిశ్వాసంతో ఉత్సాహాన్ని, ఉద్వేగాన్ని క్రమశిక్షణతో, క్రమపద్ధతిలో నడిపితే ఆశయసిద్ధి అతిసునాయాసం.

* మనం నిద్రించేముందు పడకపై పడుకొని ఆరోజు చేసిన సత్కార్యాలు, హాయిగొల్పే సన్నివేశాలు తలుచుకొని ఎంత ప్రశాంతంగా నిద్రపోతామో అట్లాగే మన జీవితంలో అధిక

భాగం మానవసేవకై, భగవత్సేవకై వినియోగించి చివరకు మరణ శయ్యపై ఉన్నపుడు మన జీవిత మధురానుభవాలను స్మృతిపథంలోకి తెచ్చుకొని ఆనందంతో హాయిగా ప్రాణాలు విడుస్తాం.

* స్త్రీలు బంగారాన్ని ప్రాణప్రదంగా చూసుకుంటారు. వారి ప్రాణాలొకెత్తు, బంగారం ఒకెత్తు, బంగారంకోసం చోరులు ప్రాణం తీయటానికైనా సంశయింపరు. అంత విలువగా భావించే బంగారాన్ని మాతృదేశ రక్షణకు కానుకగా సమర్పించడం వారి అద్వితీయ దేశభక్తి కాక మరేమిటి?

* మనం మట్టితో తయారుచేసిన కుండను పగులగొట్టాలంటే చేతులారా పగులగొట్టలేంగదా! అలాంటప్పుడు దేవుడు సృష్టి చేసి, ప్రాణంపోసినజీవిని ఎందుకు ఇలా నశింపజేయటం? ఏమిటో ఈ సృష్టి రహస్యం ?

* ఏకోదరులలో ఒకరినొకరు ద్వేషించుకొంటూ ఉంటే వారిని చూచి పరులు అసహ్యించుకొని అపహాస్యం చేస్తారు.

* ప్రేమించకు. అధికంగా ప్రేమించకు. ప్రేమించావా నీవు బాధపడవలసి ఉంటుంది.

* తన కార్యాన్ని సఫలం చేసుకోవడానికి ఎవరి దగ్గర చెప్పవలసిన తీపిమాటలు వారికి హృదయపూర్వకంగా చెప్పుతున్నట్లు నటిస్తాడు నయవంచకుడు.

* అమ్మతరపు చుట్టాలను ఆత్మీయులుగాను, నాన్నవైపు చుట్టాలను చుట్టాలుగానే పిల్లలు భావిస్తారు. అది సనాతనంగా వస్తున్న సహజగుణం.

* ముక్కుసూటిగా ప్రవర్తించకుండా కాలానుగుణంగా ప్రవర్తిస్తాడు కార్యసాధకుడు.

* ఒకరి ఆచారవ్యవహారాలు ఇంకొకరికి నచ్చవు. వారికి నచ్చవని వీరు మానుకొంటారా ? అది సక్రమమైనప్పుడు వక్రమని చెప్పి వీరిని నొప్పించటం తప్పుకదా !

* అమ్మ గారాబమే అబ్బాయి అభివృద్ధికి అప్పుడప్పుడు అవరోధం అవుతుంది.

* నీవు ఇంటికి వచ్చినవారితో మంచిగా మాట్లాడి మర్యాద చెయ్యి. మనసులో ద్వేషంఉన్నా తెలనీయకు. కొంతకాలం ఓర్పువహిస్తే నీలోద్వేషం నశిస్తుంది. అవతలివారు తాము చేసిన అపకారాలకు సిగ్గుపడి అతి ఆప్యాయతతో నిన్ను ప్రేమిస్తారు.

* మానవులు మండుటెండలోనైనా ఉండలేరు. మహాచలిలోనైనా ఉండలేరు. మంచిగా ఉండమన్నా ఉండలేరు. మరీచెడ్డగా మారమన్నా మారలేరు. మంచిచెడ్డల కలయికతో జీవితనౌక సాగుతుంది.

* ఒకరు అయాచితంగా ఇంకొకరికి సహాయం చేయదల చారంటే వర్తమానంలోగాని భవిష్యత్తులోగాని ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని రెట్టింపులాభం ఆశించి చేస్తున్నారని గిట్టనివారు అంటారు. అవన్నీ పట్టించుకోవద్దు.

* కాలంతీరనప్పుడు మృత్యుముఖం నుంచైనా తప్పించు కొంటారు. కాని అది సమీపించినప్పుడు పంచామృతం సేవించినా అరక్షణమైనా నిలువలేరు.

* గతాన్ని స్మృతిపథంలోకి తెచ్చుకొంటూ భవిష్యత్తుపై తీయని ఆశలతో కలలుకనేవారుండటం సహజమే.

* లోపంలాగా సంఘానికి కన్పిస్తే పకపకానవ్వుతుంది. పళ్ళికిలిస్తుంది. అదిలోపం కాదని చెప్తే తాపంతో కోప్పడు తుంది. నిజానికితావు లేదంటుంది. మీద విరుచుకు పడుతుంది.

* పాపంచేసి పశ్చాత్తాపం పొందితే హారతికర్పూరంలా హరించుకు పోతుంది. మళ్ళీమళ్ళీ పాపంచేస్తూ పశ్చాత్తాపం నటిస్తూఉంటే పాపం పదిరెట్లవుతుంది. దానిని మోయలేక, త్రోయలేక అష్టకష్టాలు అనుభవిస్తావు.

* మనం మంచితనంతోను, నిష్కల్మష సేవలతోను పర ల మనసులను అలరించాలి. అవసరమైతే మనప్రాణాలు కూడా ఇవ్వటానికి వెనుకంజ వేయకూడదు.

తాడి వెంకట కృష్ణారావు

* అవసరమొచ్చినపుడు అతివినయంగా ఉండి అన్నీ ఉన్నప్పుడు అదిరిపడకూడదు.

* నువ్వు నాటకమాడుతున్నావంటాడు. తాను ఆడే నాటకం తాను తెలుసుకోంటే ఇతరులను అంతగట్టిగా అనలేడు.

* సంకల్పం సరిగా నిల్పితే సాధించటం సులభమే.

* పెట్టిదెప్పటం మానవులకు పుట్టుకతో వచ్చినబుద్ధి. అందువల్ల అన్నారని బాధపడటం అనవసరం.

* మానవమాత్రుడవైన నీవు అజాతశత్రువు కావాలని కోరుకోవటం తెలివితక్కువతనం. నీధర్మాన్ని నిజాయితీతో నిర్వర్తించు. అంతే.

* ప్రేమతో మాట్లాడేవారినే పరిహాసిస్తారు. చంద్రునిలో మచ్చనే పదేపదే చారడేసి కళ్ళతో చూస్తారు.

* అమాయకుడని భ్రమపడకు. ఆ మాయకునితో అజాగ్రత్తతో కాకుండా జాగ్రత్తతో మాట్లాడు.

* పొరలి వచ్చే కష్టాలు, తరలి వెళ్ళే ఇష్టాలు.

* ఎంత అవసరమొచ్చినా అప్పుచేయకు. అది నీపరువుకే తీరని దెబ్బ. నీమాటకే పరమ శత్రువు.

* ఇనుక అంటుకుంటే శుభ్రంచేసుకోవటంవంటిది మంచి వారితో వాదన. బంకమట్టి అంటుకొంటే కడుక్కోవటం వంటిది చెడ్డవారితో వాదన.

* కొందరి స్థితిగతులు మంచిగా మారేకొద్దీ గొంతు పెరుగుతూ ఉంటుంది లేదా తగ్గుతూ ఉంటుంది.

* డబ్బుపిచ్చి ఎంత నీచానికైనా దిగజారుస్తుంది. అందుకే ఆ విషవలయంలో పడి గిరగిరా తిరగవద్దు

* సూర్యకిరణాలు ఉదయం సాయంత్రం పొడవుగా ఉంటున్నట్లే మానవులు బాల్యవృద్ధాప్యాలలో ఇంచుమించు ఒకే స్థితి కలిగి ఉంటారు.

* వసంత కాలంలో కమ్మని కవిత కదనుత్రొక్కుతూ కవుల గుండెలు కళకళలాడుతుంటాయి. వేయి స్వర్గాలలోనైనా కలగని ఆనందం కమ్మని కవితలో కలుగుతుంది.

* రవికి తీక్షణమైన చూపులు, కవికి నిశితమైన ఊహాలు ఉంటాయి.

* అయ్యో పాపంఅంటూ నటనగా సానుభూతిని ప్రకటిస్తూ స్నేహితుల గుట్టును తెలుసుకోవటానికి తహతహలాడుతారు. విషయం తెలుసుకొని వారిని లోలోన హీనంగా చూడటం సాధారణమై పోతుంది.

* పాపాలు చేసిన దుర్జనులు పాపాలలోనే దహించుకు పోతారు. పుణ్యాలు చేసిన సజ్జనులు పుణ్యాలతోనే పరిశుద్ధు లవుతారు.

* ఒకవంక తాము అపకారం చేస్తూనేమళ్ళీ ఎదురుతిరిగి ఇంత అపకారం, అన్యాయం చేస్తావని కలలో కూడా అనుకోలేదు అని అంటారు మడతపేచీ మనుషులు.

* తగువుపెంచి తమాషాగా చూసేవాళ్ళు ఎంతోమంది. తగదుబాబూ తగువు అనేవాళ్ళు కొద్దిమందే.

* నూనెరాచుకొంటే చేతులకు పనసపండు జిగురు ఎట్లా అంటదో ఇట్లానే గుణంగల స్త్రీపురుషులు ఎవరితో కలిసిమెలిసి తిరిగినా ఏమీఫరవాలేదు.

* ప్రశాంత వాతావరణం పాడుచేయటం, నిశ్చలమైననీటిలో రాయి విసరటం నీచుని లక్షణం.

* తల్లిదండ్రులు చెప్పేదంతా అక్షరాలా పాటించమని బాధించటం లేదు. కాని వారికి తోచినంతవరకుబిడ్డల అభివృద్ధికి మంచిదనే చెపుతారు. దానిని అర్థంచేసుకొని వారిమాటలను తిరస్కరించకుండా సాధ్యమైనంత వరకూ ఆచరించటం మంచిది.

* కయ్యానికి కాలుదువ్వే మనస్తత్వంగలవారివద్ద సమానం

వహించి చిరునవ్వు చిలకాలి. కలహానికి కలహం తోడైతే కలిగేది అస్తవ్యస్త పరిస్థితి. మిగిలేది అశాంతి.

* అలనాటి రూప, శబ్ద, గమనాది విషయాలు మనోనేత్రాలతో తిలకించవచ్చు, ఆలకించవచ్చు.

* దారిలో విలువైన వస్తువు కన్పిస్తే నలుదిక్కులూ పారజూచి వెంటనే దాచేసి గంపెడాశతో గమ్యాన్ని త్వరగా జేరి రహస్యంగా దాన్ని ఎన్నో మార్లు చూసి ఎట్లా మురిసిపోతామో అట్లాగే జీవిత పథంలో పయనిస్తున్నపుడు భక్తిని అంత ఆత్రుతతో చేకొని సాగుతూ, భగవంతుని చూడాలన్న ఆశతో, భక్తితో మునిగి తేలుతూ పరమానందాన్ని పొందాలి.

* ఒక కార్యాన్ని తలపెట్టినపుడు దానిని గురించి విశాలమైన భావంతో, దూరదృష్టితో, ప్రతి అంశాన్ని తుణ్ణంగా పరిశీలించి అడుగు వేస్తే సత్ఫలితాన్ని పొందవచ్చు.

* విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నప్పుడు ఒక్క క్షణమైనా వృథాకాకుండా సద్వినియోగం చేసేటట్లు భావి జీవితంలో కూడా కాలాన్ని సద్వినియోగం చేయాలి.

* పచ్చి ఈతాకులతో పని చేయటం వంటిది ధన మదాంధులతో మెలగటం, ఎండు ఈతాకులతో పనిచేయటం వంటిది నిరహంకారులైన ధనవంతులతో మెలగటం.

తాడి వెంకట కృష్ణారావు

* వినయ విధేయతలుగల విద్యావంతుడైనా, ఉద్యోగస్థుడైనా, ఉన్నతపదవిగల వాడైనా ఉన్నవారి దగ్గర చులకనే.

* బ్రతికున్నంతకాలం భగవంతుణ్ణి తలవనైనా తలవకుండా తనవారికోసం రేయింబవళ్ళూ తపించిపోయేవారు మరణిస్తే మరుక్షణంలోనే వాకిట్లో వేసెస్తారు. కొన్ని గంటలలోనే తొందరపడి ఆ వీధినుంచే శ్మశానానికి తరలించుకపోయి కాల్చేస్తారు లేదా పాతేస్తారు.

* పక్షిపగలంతా ఆకాశంలో ఎంతఎత్తుకు ఎగిరినా సాయంత్రమయ్యేసరికి తనస్థానాన్ని చేరుకొంటుంది. ఎవరు ఎన్నివిధాలుగా మిడిసిపడినా తుదకు మరణిస్తున్నారు. ఈ సత్యాన్ని తెలుసుకొని మానవుడు భగవంతుని పదయుగళాన్ని అందుకోవటానికి ప్రయత్నించాలి.

* శిఖరాగ్రాన్ని చేరుకుందామని పాతాళంలోకి పడిపోతున్నావు. నీ ప్రజ్ఞకుతోడు దైవ సహాయంకూడా తోడైతేనే నీవు ఆశించింది సాధించగలుగుతావు.

* నటుడు తన అమోఘమైన నటనతో, రచయిత తన అమూల్యమైన రచనలతో సంఘాన్ని సంస్కరించాలి.

* మాటల పొందిక పాటకు అందం. భగవంతుని రూపం భక్తులకు పరమానందం.

* కన్నీరు కావాలా కడివెడు ఇస్తాం. సానుభూతి కావాలా సర్వదా ఇస్తాం. ఆర్థిక సహాయమా అడగవద్దు అంటారు.

* అతి ఎప్పుడైనా అనర్థం. మితంఎల్లపుడూ ఆచరణీయం.

* నాల్గురాళ్ళు సంపాదిస్తున్నవాని ఇల్లాలు, భర్త పద్ధతులు, మాటలు నచ్చకపోయినా ఎట్లాగో సరిపెట్టుకొని సంసారం గడుపుతుంది.

* మెత్తమెత్తని మాటలకు మత్తెక్కి చిత్తయిపోయి చివరకు తెలుసుకొంటే ఒరిగిందేమిటని బాధపడకు. నిన్నుచూసి నీతరువాతవారు బుద్ధిగలిగి ఉంటారు.

* పిల్లిగాని, పుల్లలుగాని, విధవగాని, శవంగాని, కొత్త కుండగాని ఎదురైతే అశుభం జరుగుతుందని, గోవుగాని, ఏనుగు గాని ఎదురైనా, గుడిగంటలుగాని, మంగళవాద్యాలుగాని వినిపించినా శుభం జరుగుతుందని భావించటం మూఢనమ్మకమే.

* చీకటిలో చల్లగా గొంతులు కోయించి, తెరముందు మెల్లగా న్యాయానికి మేకులు వేస్తున్నారు.

* మానవులు భగవంతునికి రెండుచేతులతో ఎట్లా నమస్కరిస్తున్నారో అట్లాగే దేశం ప్రమాదస్థితిలో ఉన్నపుడు స్త్రీ పురుష భేదంలేకుండా రాత్రింబవళ్ళు ఎవరి రంగంలో వారు కష్టపడి పనిచేయాలి.

* తుంగముబ్బులు మొలిచే పొలంలో బంగారుపంటలు పండించటానికి ప్రయత్నించేటట్లు దారితప్పిన మనిషిని మనిషిగా మార్చడానికి ప్రయత్నించాలి.

* అతివాగుడు వాగే వారితో కలిసిమెలిసి తిరగటం బ్రేకులు లేని బండిలో ప్రయాణం వంటిది.

* కమనీయరూపంతో ఈ గమ్మత్తు కన్నులకు ఒకప్పుడు కన్పించినవస్తువు మరొకప్పుడు మసికంటే హీనంగా కన్పించ వచ్చు.

* నిజాయితీ పరునిపై అనాదరణ, అవిశ్వాసం, అమృత హృదయునిపట్ల అసూయ, ద్వేషం, ఆదర్శజీవిపై ఆరోపణలు, అపనిందలు, కాని ఎంత మసిపూసినా మేలిమి బంగారం నిగనిగ లాడుతూ మెరుస్తూనే వుంటుంది.

* సుగంధమైనా, దుర్గంధమైనా మోసేదివాయువు. అనుభ వించేదీ, ఆనందించేదీ గ్రహీతలు. దుర్మార్గుడైనా, సన్మార్గుడైనా ఓర్చేవి తల్లిదండ్రులు.

* గాలినుండి గంధాన్ని, జలంనుండి రుచిని తీసిచూపించ లేనట్లే సర్వవ్యాపకుడైన పరమేశ్వరుణ్ణి సర్వులఎదుటా సాక్షాత్కరింపజేయటం సాధ్యంకాదు.

* పదవివున్నప్పుడుగాని, డబ్బువున్నప్పుడుగాని పలుసార్లు ప్రదక్షిణ చేసినవారు అది కాస్త హుళక్కి అయిననాడు ఎక్కడివారక్కడ పలాయనం చిత్తగిస్తారు.

* మరణించే వరకూ మానవసేవ చేయాలనే తలంపు ఉండటం మంచిఆశయమే కాని స్వార్థచింతనతో పిచ్చెక్కిపోవటం ఎంతమాత్రం కూడనిది.

* డంబమైన మాటలతో రచన సాగించ నక్కరలేదు. నిర్మాణాత్మకం, నీతిదాయకం, అయిన రచన సామాన్య భాషలో ఉన్నా చాలు.

* ఎలుకను పట్టేపిల్లిలా, చేపనుపట్టే కొంగలా అసూయా పరులు సమయం కోసం కాచుక్కూర్చొని వుంటారు. వారితో కలిసిమెలిసి తిరగవలసి వచ్చినపుడు జాగ్రత్త వహించాలి.

* శిష్యుడు పైకివస్తే గురువు గర్వించాలి. కాని ఈర్ష్య అసూయలు పొందరాదు. పైకివెళ్ళే కొద్దీ శిష్యునికి గురుభక్తి పెరగాలి. కాని నిర్లక్ష్యం, నిరాదరణ చూపరాదు.

* బాగుపడాలనే కోరిక ఉండటం మంచిదే కాని అడ్డదిడ్డమైనదార్లు త్రొక్కడం, నానాగడ్డికరవటం ఎంతో హేయమైనది.

* అద్దాల మేడలో కాలంగడుపుతూ అహంభావంతో అందరి మీదా రాళ్ళువిసరవద్దు. మంది ఎదురుతిరిగితే మసైపోతావు.

* సంసారాలు నిలబెట్టుకోవడానికి కొందరు తాపత్రయ పడుతుంటే, చేజేతులా సంసారాలను కూల్చుకొనే ప్రయత్నంలో కొందరు సతమతమవుతున్నారు.

* గుళ్ళో అర్చనచేసినా, చర్చిలో ప్రార్థన చేసినా, మసీదులో నమాజు చేసినా మనశ్శాంతికోసం, మనోనిగ్రహంకోసం, పవిత్ర జీవనం కోసం మాత్రమే. కాని ప్రేమకు, త్యాగానికి, ఆరాధనకు, సేవాతత్పరతకూ మతాలు అడ్డుకారాదు.

* మానవజీవితం ప్రేమానుబంధాలతో ఆదినుంచీ ముందుకు సాగిపోతున్నమాట సత్యమే. ఇది అసత్యమైనా, ఆద్యంతం లేని కాలగమనంలా నిత్యనూతనంగానే అగుపిస్తున్నది.

* కన్నకూతురికోసం కట్నకానుకలు ఇచ్చుకోలేక, పెళ్ళి చెయ్యలేక బాధపడే తల్లిదండ్రులే కొడుక్కి కట్నం కావాలని వెర్రెత్తిపోవటం ఏమి విడ్డూరం?

* ఇష్టంలేని పెళ్ళిచేసుకొని జీవితాంతం నరకం అనుభవించే కంటే పెద్దవారిని ఒప్పించైనా, నొప్పించైనా ఇష్టమైన పెళ్ళిచేసుకొని సుఖసంతోషాలతో కాలంగడపటం మంచిది.

* ఒక మంచిపని చేయాలనే ఆలోచన వస్తే వాయిదా వేయకుండా వెంటనే దానికి పూనుకోవటం, లక్ష్యసాధనలో ఎన్ని అవరోధాలు ఎదురయినా పట్టుదలతో దాటి గమ్యాన్ని చేరటం ధీమని లక్షణం.

* ద్వేషించటం, పీడించటం, గోతులు తీయటం మాని చేయూత నివ్వటం, అభిమానించటం అలవాటు చేసుకో.

* నీకు గిట్టనివారైనా, వారిలోవున్న సుగుణాన్ని మెచ్చుకో. కాని సుగుణాల్ని కూడా దుర్గుణాలుగా ఎంచి చాటుగా పదిమందిచెంతా ప్రచారం చేయటం మాత్రం శ్రేయస్కరం కాదు.

* క్రమశిక్షణ, సమయపాలన, ఉన్నత ఆదర్శం, సేవాభావం, దానగుణం, శీలసంపద పరోపకారం వంటి సద్గుణాలన్నీ బాల్యంనుంచే అబ్బేటట్లు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషిచేస్తే ఉత్తమ పౌరులవుతారు.

* ఆర్తులను, అనాథలను, పట్టించుకోకుండా ముందుకు సాగిపోవటంలో గొప్పతనం లేదు. వారికి అండగా నిలబడు అదేనీకు పూలబాట అవుతుంది.

* మాటఇచ్చి తప్పటంకంటే మరణించటం మేలు. దీని కంటే మాటఇవ్వక పోవటం ఉత్తమం.

* అందరికోసం పాటుపడేవారు, పదికాలాలపాటు పది మంది హృదయాల్లో నిలిచిపోతారు. స్వార్థచింతనతో కాలం గడిపేవారు గతించినా తలచేవారు ఉండరు.

* ఇతర ఆలోచనల్లో మునిగితేలుతూ పూజామందిరంలో కూర్చొని దేవుని ప్రార్థిస్తే ప్రయోజనంలేదు. ముందు నీ ఆలోచనా విధానంలో మార్పు రావాలి. ఆతర్వాత దేవుని ఒక్కనిముషం ఏకాగ్రతతో ధ్యానించినా చాలు.

* ముసలితనంలో నీవాళ్ళందరూ నిన్ను ఆదుకుంటారని ఆశపడవద్దు. ధనవంతుల పరిస్థితే అధ్వాన్నంగావుంటే పేదవారి విషయంలో ఇంకాచెప్పాలా? అందుకే ఆ భగవంతుని నమ్ముకుంటే వృద్ధాప్యంలో నిన్నుకంటికి రెప్పలా కాపాడుతాడు.

* ఎప్పుడూ ఎవ్వరినీ ఇబ్బంది పెట్టకుండా కాలం గడుపుతూ అవసరమొచ్చినపుడు అవతలివారిని మంత్రముగ్ధుల్ని చేసివేసి పనిగడుపుకొనే నేర్పు కొందరికుంటుంది.

* శ్మశాన వైరాగ్యం, ప్రసూతి వైరాగ్యం కాదు కావలసింది. క్షణికోద్రేకంలో చేసిన నిర్ణయాలు సరియైన ఆలోచనలుకాదు. మాయను ఛేదించాలి. సత్య దర్శనంకోసం తపించాలి. ధ్యానంలో ఆనందం, రుచి గ్రహించాలి. సర్వేశ్వరుని కరుణకు పాత్రులు కావాలి.

* కామంవల్ల విచక్షణజ్ఞానం నశిస్తుంది నాగస్వరంవింటే నాగుపాముతన ఆగ్రహాన్ని వదిలి ఏవిధంగా నాట్యం చేస్తుందో ఆ విధంగానే కామంముందు ఈ కర్మేంద్రియాలు, ఈ జ్ఞానేంద్రియాలు తమతమ వివేకాన్ని విడిచి బానిసలై పోతాయి. ఇటువంటి విషమ పరిస్థితినుండి కాపాడేది ఒక్క భగవన్నామమే.

* సర్వతీర్థాలు సాగివచ్చినా, సకలయాత్రలు చేసివచ్చినా మనసునిలకడ లేనట్లయితే ఫలితం శూన్యమే కదా!

* నిన్ను నీవు నిగ్రహించుకోలేనప్పుడు ఇతరులను నీవు దారిలో పెట్టటానికి ప్రయత్నించకు.

* పాపం పండిపోయినా, పుణ్యం నిండిపోయినా మరణం తథ్యం.

* కష్టజీవి కడగండ్లు, ముష్టివాని వడగండ్లు వర్ణించలేం.

* ప్రతి రచనలోనూ ఒక దివ్యమైన సందేశాన్ని ప్రజావళి కందజేసి పరివర్తన కలిగించటమే ఆ రచనకు జీవం.

* తరుణం మించిన తపస్సు, పరువం మించిన పెళ్ళి నిరర్థకం.

* తొంగిచూసే కష్టాలు, పొంగివచ్చే దుఃఖాలు తీరే దెప్పుడో?

* చిలకరిస్తే వెన్నవచ్చేటట్లు పలకరిస్తే పన్నీరు చిలకాలి.

* పేదలు కార్చిన కన్నీరు పాదులకెన్నిటికో పోయవచ్చు.

* జాలిలేని హృదయం గాలిలేని గృహం వంటిది.

* ఏడుకొండలు ఎక్కటం ఎంతోకష్టం. శ్రీనివాసుడికది ఎంతోఇష్టం.

* కొందరికి అష్టకష్టాలే ఆభరణాలు, అవమానాలే ఆనందాలు.

* మనోనిగ్రహంసాధించలేని మనిషి సత్యాన్ని గ్రహించటం సాధ్యంకాదు.

* భక్తిలేని పూజ, భావంలేని మాట ఒక్కటే.

* పొలానికి ఎరువు ఇంటికి పరువు.

* గుణహీనులకన్నా గుడ్డివారు మిన్న.

* నిరుపేదల కన్నీరు స్వార్థపరులైన సంపన్నుల పన్నీరు.

* మనిషికి కళ్ళుఎంతో రాజ్యానికి రైతు అంతే.

* వేసవికాలంలో చల్లగాలి సోకితే ఆహ్లాదం కలిగేటట్లు సుభాషితాలు వింటూవుంటే ఎంతో ఆనందం కలుగుతుంది నిజమైన ఆనందం అవి అనుసరించటంవల్ల లభిస్తుంది.

* * * * * *